13-07Pg1exHMNWJQE:Layout 1 13/07/23 11:46 PM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అనంతపురం fb.com/vaartha

PUBLISHED FROM ANANTAPUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

13-7-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 163, పేజీలు : 08+4 వెల : 6.50

ఫ్రాన్స్ 'నేషనల్ డే' వేడుకలకు ప్రధాని మోడీ

ప్రపంచ వేద విజ్ఞాన కేంద్రంగా ఎస్‌కెయు

## అధికారంలోకి వచ్చాక సంపద సృష్టిస్తాం సంక్షేమం సాధిస్తాం..



### రాష్ట్రానికి విభజన నష్టం కంటే వైఎస్సార్సీతో జరిగిన నష్టం ఎక్కువ

### జల్లికట్టుకోసం తమిళనాడు ఏకమైంది రాష్ట్రంకోసం మనం కాలేమా?

### రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడతా..

### మీడియాతో ఇష్టాగోష్టిలో మాజీ సిఎం చంద్రబాబు

**అమరావతి, జులై 12, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విభజన సమయంలో ప్రజలు బాధను అనుభవించారి, రాష్ట్రం కూడ నష్టపోయిందని, కానీ రాష్ట్రానికి విభజనతో జరిగిన నష్టం కంటే వైఎస్సార్సీ పాలనలోనే ఎక్కువ నష్టం జరిగిందని టిడిపి అధినేతచంద్రబాబునాయుడు అన్నారు. సిఎం జగన్ మూర్ఖపు నిర్ణయాలకు రాష్ట్రం బలైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. జగన్ తన అసమర్ధతతో పోలవరంను, కక్షతో అమరావతిని నాశనం చేశారని అన్నారు.. దీని వల్ల అంతిమంగా నష్టపోయింది రాష్ట్రం, ప్రజలే అన్నారు.. బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో మీడియా ప్రతినిధులతో చంద్రబాబు చిట్‌చాట్ చేశారు. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులు, పాలనా పరమైన వ్యవహారాలు, ప్రజల సమస్యలు, టిడిపి నిర్వహించబోయే కార్యక్రమాలపై తన ఆలోచనలను పంచుకున్నారు..

**మహిళ జీవితాలు మార్చేలా మహాశక్తి':**

మహానాడులో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రకటించిన పథకాలను మరింతగా ప్రజల్లో తీసుకెళ్లనున్నట్టు తెలిపారు. ఇప్పటికే బస్సు యాత్ర నడుస్తోందని, మహిళలకు ప్రకటించిన పథకాలపై ప్రత్యేకంగా ప్రచార కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈనెల14న పార్టీకార్యాలయంలో మహాశక్తి కార్యక్రమంపై ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చంద్రబాబు తెలిపారు.. బస్సులు, కార్లు ద్వారా మహిళా నేతలు, కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా 50 రోజులపాటు పర్యటనలు చేస్తారని అన్నారు. ఇందులో భాగంగా వేలాది గ్రామాల్లో డోర్‌టుడోర్ ప్రచారం ఉంటుందని అన్నారు. అన్ని అంశాలు చర్చించి మహిళలకు సంబంధించిన 'తల్లికి వందనం', 'మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం', 'ఆడబిడ్డ పథకం కింద నెలకు రూ.1500, ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాలు ప్రకటించినట్టు తెలిపారు.



## ఎన్నికలు వస్తున్నాయి.. సిద్ధంకండి: సిఎం

**విజయవాడ,జులై12 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో తొమ్మిదినెలల్లో ఎన్నికలు వస్తున్నాయని,సిద్ధపడాలని సిఎం జగన్ స్పష్టం చేసారు.బుధవారం మంత్రి మండలి సమావేశం తరువాత ఆయన మంత్రులతో మాట్లాడుతూ జగన్న సురక్షణను గమనించాలన్నారు.రాష్ట్రంలో నిర్దేశిత షెడ్యూల్ మేరకు ఎన్నికలు జరుగుతాయన్నారు.మన లక్ష్యం 175/175 ఇందుకుఅనుగుణంగా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలన్నారు.ఎన్నికలకు ఇంకా మిగిలి ఉన్నది తొమ్మిది నెలలేనన్నారు.ఈ తొమ్మిది నెలలు మనం కష్టపడితే మన అనుకున్న లక్ష్యాలకుఅనుగుణంగా పూర్తిస్థాయి గెలుపు మన దేనన్నారు. ఉద్యోగుల వేతనాల సవరణ కోసం కమిటీ వేసామన్నారు. లంక భూములు, అసైన్డ్

≫2

## లంక భూములపై హక్కు సాగుదారులకే

### • కేబినెట్ సమావేశంలో నిర్ణయం • అమరావతి ఆర్-5 జోన్‌లో 47 వేల ఇళ్లు • వర్సిటీ అధ్యాపకుల రిటైర్మెంట్ 65కు పెంపు • గండికోట రిజర్వాయర్ నిర్వాసితులకు ప్యాకేజి • శ్రీసిటీలో కోకోబటర్, పౌడర్ ఫ్యాక్టరీ నిర్మాణం

**విజయవాడ,జులై12, ప్రభాతవార్తప్రతినిధి:** భూమిలేని నిరుపేదలకు అసైన్డ్‌ల్యాండులు, లంక భూములను వాటి సాగుదారులకే కేటాయింపుకు మంత్రి మండలి సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది.కృష్ణా,గోదావరి లంకభూముల్లో ఇప్పటికే వాటిని సాగు చేసుకుంటున్న రైతులకు వాటిపై హక్కు కల్పించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధ్యక్షతన సచివాలయంలోని కేబినేట్ సమావేశ మందిరంలో మంత్రిమండలి భేటీ జరిగింది. సిఆర్‌డిఎ పరిధిలోని ఆర్-5 జోన్‌లో 47వేల ఇళ్ల నిర్మాణాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మొత్తం 55 అంశాలు అజెండా మంత్రి మండలి సమావేశం జరిగింది.ఆయా అంశాలపై మంత్రిమండలి క్షుణంగా చర్చింది. మొత్తం 63,191,84 ఎకరాల అసైన్డ్‌మెంట్ ల్యాండ్స్, లంకభూముల విషయంలో 66,111 మందికి పూర్తి హక్కులు కేటాయిస్తూ కేబినెట్ తీసుకున్న నిర్ణయం తీసుకుంది.ఈ ప్రతిపాదనపై సిఎం జగన్ మాట్లాడుతూ లంకభూముల సాగుదారులకు పట్టాలు అందిస్తామన్న మన మాటను నిలుపుకుంటున్నామన్నారు. అసైన్డ్ భూములకు సంబంధించి మనం గతంలోఇచ్చిన వాగ్దానాలకు అనుగుణంగానే చర్యలు తీసుకుంటు న్నామన్నారు. లంక భూముల సాగుదారులకు పట్టాలను అందించే కార్యక్రమాన్ని త్వరలో అమలు చేస్తామన్నారు.లంకభూములకు సంబంధించి రెవెన్యూ యంత్రాంగం 9,062.39 ఎకరాలకు సంబంధించిన 19,176 దరఖాస్తులను అర్హమైనవిగా గుర్తించింది.ఎ-కేటగిరిలో 475.93 ఎకరాలను,1,178 మందికి, బి.- కేటగిరిలో 848.22 ఎకరాలను 2,333 మందికి,సీ- కేటగిరిలో 7,73,25 ఎకరాలు 15,665 మందికి ఇవ్వాలని నిర్ణయించారు.

ఈ భూములకు జిల్లా కలెక్టర్ సంతకంతో పట్టాలు ఇస్తారు.లంకభూముల పంపిణీలో అత్యధికంగా కృష్ణాజిల్లాలో 3,570 ఎకరాలకు సంబంధించి 6,257 మందికి పట్టాలు ఇవ్వనున్నారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం లంకభూములకు పట్టాలను అందజేస్తోందని సిఎం జగన్ గతంలోనే స్పష్టం చేసారు.ఈ వారంలో మంత్రి మండలి సమావేశం సిఎం జగన్ అధ్యక్షతన జరుగుతుంది,ఈ సమావేశంలో లంకభూములను సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇచ్చే దిశలో ప్రతిపాదన ప్రవేశపెట్టి తీర్మానం చేస్తారు.త్వరలో లంకభూములకు సంబంధించి రైతులకు పట్టాలనుఇచ్చే కార్యక్రమాన్ని సిఎం జగన్ చేపడతారు. లంక భూములసాగుదారులకు గతంలో మనం ఏమైతే హక్కులు

≫2

## వలంటీర్ల జీతం రోజుకు 164 రూపాయలా?

### వారి పరిస్థితిపై విచారం వ్యక్తం చేసిన పవన్

### వలంటీర్లలో కొందరు ఇళ్లలో రెక్కీ చేస్తున్నారు

### లొంగకపోతే పథకాలు ఆపేస్తామని బెదిరిస్తున్నారు

### తాడేపల్లిగూడెం బహిరంగసభలో జనసేనాని

**తాడేపల్లిగూడెం, జులై12,ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వలంటీర్లను వదలలేదు. వారాహి విజయ యాత్ర రెండో విడతలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం ఎస్.వి.ఆర్. సర్కిల్‌లో బుధవారం రాత్రి జరిగిన బహిరంగ సభలో వారాహి వాహనంపైనుంచి పవన్ ప్రసంగించారు. వలంటీర్‌కు ప్రభుత్వం ఇచ్చే ఒక రోజు జీతం 164 రూపాయలు 38 పైసలు బూమ్ బూమ్‌కు ఎక్కువ...ఆంధ్రా గోల్డ్‌కు తక్కువ... అంటూ మద్యం ధరలతో పోల్చి చెప్పారు. వలంటీర్లు తనకు సోదర సమానులని అన్నదమ్ములు, అక్కా చెల్లెలు లాంటివారు, ఇపుడు వస్తున్న రూ.5 వేలకు మరో రూ.5 వేలు వేసి ఇచ్చే మనసున్న వాడిని...అంటూనే మరోవైపు వలంటీర్లలో పుచ్చులు, కుళ్లిపోయిన వ్యక్తులు, క్రిమినల్స్ ఉన్నారంటూ తీవ్ర స్థాయిలో విమర్శించారు. వలంటీర్లు అనే గద్దల కాళ్ల కింద జనం కోడి పిల్లల్లా నలిగిపోతున్నారని పేర్కొన్నారు. ఏ వలంటీరు అయినా ఇబ్బంది పెడితే పోలీస్ స్టేషన్‌కు వెళ్లండి, జనసేనను ఆశ్రయించండి అంటూ పిలుపు ఇచ్చారు. వలంటీర్లు ఇళ్లలో రెక్కీ చేస్తున్నారంటూ పవన్ తీవ్రమైన వ్యాఖ్యలు చేసారు. ఒంటరి ఆడ పిల్లలను టార్గెట్ చేస్తున్నారని, పెద్దలు ఇంట్లో లేని సమయంలో వెళ్లి వాళ్లను లొంగదీసుకుంటున్నారని, లొంగకపోతే పథకాలు ఆపేస్తామని బెదిరిస్తున్నారని వాలంటీర్లనుద్దేశించి పవన్ తీవ్రమైన ఆరోపణలు చేసారు. తిరుపతిలో ఎర్ర చందనం స్మగ్లింగ్, గుంటూరులో రౌడీయిజం, మద్యం అక్రమ రవాణా వంటి కేసుల్లో వలంటీర్లు పట్టుబడ్డారని ఉదహరించారు. జగన్ మాట్లాడితే నేను హైదరాబాద్‌లో ఉంటున్నానంటాడు, మరి వలంటీర్లు ద్వారా సేకరించిన ఈ రాష్ట్ర ప్రజల మొత్తండేటా హైదరాబాద్ నానక్

≫2



తాడేపల్లిగూడెం బహిరంగ సభలో ప్రసంగిస్తున్న జనసేన అధినేత పవన్

## ఎపి పిఆర్సీ చైర్మన్‌గా మన్మోహన్‌సింగ్

**విజయవాడ,జులై12, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణకు 12వ పీఆర్సీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం ఇటీవల ఉద్యోగులకు 12వ పేస్కేలు సవరణకు సంబంధించి కమిటీని నియమిస్తామని వాగ్దానం చేసింది.ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణకు 12వ పీఆర్సీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ కమిటీకి చైర్మన్‌గా విశ్రాంత ఐఎఎస్ అధికారి మన్మోహన్‌సింగ్‌ను నియమిం చింది. ఏడాదిలోగా పీఆర్సీసీ వివిధ అంశాలపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొంది, వివిధ ప్రభుత్వశాఖలు, కేటగిరిలకు చెందిన ఉద్యోగులందరి వివరాలు, వారికి సంబంధించిన అంశాలతో పాటు స్థానికంగా ఉన్న పరిస్థితులు, కరువు భత్యంపై అధ్యయనం చేసిన తరువాత సిఫార్సులు చేయాలని పీఆర్సీకి ప్రభుత్వం సూచించింది.

ఉద్యోగుల వేతనాల పెంపు ఇతర సదుపాయాల కల్పన తదితరంశాలపై పీఆర్సీ పరిశీలన చేస్తుంది.12వ పీఆర్సీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళన చేసారు.ఈ క్రమంలో వారిని మంత్రుల కమిటీ ద్వారా చర్చలకు పిలిచిన ప్రభుత్వం పీఆర్సీ ఏర్పాటుకు అంగీకరించింది.ఈ కమిటీకి సంబంధించిన పలు వివరాలను ప్రభుత్వం ప్రకటించాల్సి ఉంది.



## తక్కువ ధరకే టమాటా!

### అందించేందుకు కేంద్రం వ్యూహం

### మిగులు రాష్ట్రాలు ఎపి, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు సరఫరా

### కొన్ని రాష్ట్రాల్లో రూ. 250 దాటిన ధర

**న్యూఢిల్లీ, జులై 12:** దేశవ్యాప్తంగా టమాటా ధరలు మండి పోతున్నాయి. అన్ని రాష్ట్రాల్లో దాదాపు కిలో టమాటా ధర రూ.150 నుంచి రూ.200 పలుకుతోంది. కొన్ని ప్రాంతాల్లో అయితే రూ. 250 కంటే అధిక ధరకు టమాటాను విక్రయిస్తున్నారు. అయితే ఇటీవల భారీగా పెరిగిన చికెన్ ధరలు, నేల చూపులు చూడటంతో కిలో చికెన్ రూ.150 నుంచి రూ.180 మధ్య అమ్ముతున్నారు. దీంతో చికెన్ కన్నా టమాటానే ఎక్కువ ధర ఉందని నెటిజన్లు ట్రోల్స్ చేస్తున్నారు. అటు ప్రతిపక్షాల నుంచి కూడా కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. టమాటా ధరలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నియంత్రించలేకపోతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం, టమాటా ధరలను తగ్గించి అందరికి అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతోంది. అయితే ఈ టమాటా పంటను ప్రభుత్వం అధిక సంఖ్యలో సేకరించి సబ్సిడీ మీద వినియోగదారులకు అందించాలని కేంద్రం నిర్ణయం తీసు

≫2




ప్రయోగానికి సిద్ధంగా ఉన్న ఎల్‌విఎం3-ఎం4 రాకెట్

## 'చంద్రయాన్'కు కౌంట్‌డౌన్

### రేపే ముహూర్తం, షార్‌లో తుది ఏర్పాట్లు

### పర్యవేక్షిస్తున్న ఇస్రో చైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), జులై 12 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ఉపగ్రహం చంద్రుని వైపు దూసుకెళ్లే సమయందగ్గరపడింది. శుక్రవారం మధ్యాహ్నం 2.35 గంటలకు తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. ఇక్కడి సెకండ్ లాంచ్ ప్యాడ్‌పై ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని అంతరిక్షంలో ప్రవేశపెట్టనున్నారు. ఇందుకు సంబంధించి గురువారం మధ్యాహ్నం 2.35 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. ఈ కౌంట్‌డౌన్‌లో అన్ని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వ్యవస్థలను సరిచూసుకొని ఇంధనాన్ని నింపే ప్రక్రియ కొనసాగిస్తారు. ద్రవ ఇంధన దశ, అతి శీతల క్రయో ఇంధన దశను నింపడం ముగించి రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు.

ఇందుకు సంబంధించి శాస్త్రవేత్తలు షార్‌లో ఎంఆర్‌ఆర్, ఎల్‌ఎబి సమావేశాలు నిర్వహించారు. లాంచ్ రిహార్సల్స్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ప్రయోగ వీక్షణకు కేంద్ర శాస్త్ర సాంకేతికశాఖ మంత్రి జితేంద్రప్రసాద్‌తో పాటు పలువురు విఐపిలు వస్తున్నట్లు తెలిసింది. ఇస్రో చైర్మన్ ఎస్. సోమ నాథ్ ఆధ్వర్యంలో రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదిలావుంటే ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ ప్రయోగానికి సంబంధించి ఇస్రో విడుదల చేసిన వీడియోలో అత్యద్భుత దృశ్యాలు ఉన్నాయి. రైలు పట్టాల వంటి దారిలో రాకెట్ లాంచ్ ప్యాడ్‌కు వెళ్లే సమయాన దూరంగా ఉన్న తాటిచెట్లు కూడా ఈ దృశ్యాలలో కనిపించి కనువిందు చేశాయి.

చంద్రయాన్-3లో ప్రయోగించే ల్యాండర్, రోవర్‌లు చంద్రునిపై దిగినప్పుడు జరిగే ప్రక్రియను కూడా ఊహాచిత్రాలలో పొందుపరిచారు. రాకెట్ శీర్షభాగాన చంద్రయాన్-3ని అమర్చిన ప్రదేశాన్ని కూడా గ్రాఫిక్స్‌లో ఉంచారు. మొత్తంమీద రాకెట్ ప్రయోగ సన్నాహాలలో శాస్త్రవేత్తలు తలమునకలై ఉంటే, ఇప్పటికే ప్రసార మాధ్యమాల ద్వారా చంద్రయాన్-3 గురించిన సమాచారం ఎప్పటికప్పుడు దేశ ప్రజలు తెలుసుకుంటూనే ఉన్నారు. శ్రీహరికోటలో ఈ రాకెట్ ప్రయోగానికి

≫2

## మదనపల్లెలో రైతు దారుణ హత్య

### కాళ్లు, చేతులు కట్టేసి హతమార్చిన వైనం

### నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు

**మదనపల్లెక్రైం, జులై 12 ప్రభాతవార్త :** రైతు దారుణ హత్యకుగురైన సంఘటన మదనపల్లెలో మంగళవారం రాత్రి చోటు చేసుకొంది. రైతుకు కాళ్లు, చేతులు కట్టేసి గొంతు నులిమి హత్య చేశారు. వివరాలిలావున్నాయి. మండలంలోని కొండామర్రిపల్లె పంచాయితీ బోడిమల్ దిన్నెకు చెందిన మంచూరి రాజారెడ్డి అలియాస్ రాజశేఖర్‌రెడ్డి(60)రైతు ఇతనికి భార్య జ్యోతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా మంగళవారం సాయంత్రం పాలు పితికి సమీపంలోని పాల కేంద్రానికి తీసుకెళ్లాడు. ఈ క్రమంలో డిపోలో పాలు పోసిన అనంతరం రాత్రి 8గంటల సమంయలో తిరిగి ఇంటికి బయలుదేరాడు. దారిలో చెరువు మొరవ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు కాళ్లు, చేతులు కట్టేసి గొంతుకు టవల్ బిగించి హత్య చేసి ఉండడాన్ని స్థానికులు గుర్తించి బాధిత కుటుంబ సభ్యులకు, తాలూకా పోలీసులకుసమాచారంఅందించారు. సిఐ సత్య నారాయణ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని

≫2

## ఆలయ అర్చకులకు ఇక 'నో' రిటైర్మెంట్

### కేబినెట్ సమావేశంలో నిర్ణయం

**విజయవాడ,జులై12,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలో భూముల కుంభకోణంపై మరో మారు విచారణ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకు న్నట్లు ఏపీ సమాచార,పౌర సంబంధాల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ స్పష్టం చేసారు. ఏపీ మంత్రి మండలి సమావేశా లను ఆయన బుధవారం మీడియాకు వివరిస్తూ విశాఖ ల్యాండ్ స్కామ్‌కు సంబంధించి సిట్ ఇచ్చిన నివేది కను మంత్రి మండలి ఆమోదించిందన్నారు, దేవాలయాల్లో అర్చకులకు శాశ్వతంగా పనిచేసే అవకాశం కల్పించామన్నారు.వారికి ఇక ఉద్యోగ విరమణ ఉండదన్నారు.అందుకు అనుగుణంగా చట్టాన్ని సవరించనున్నామన్నారు.దీంతో పాటు కొన్ని ఆలయాల అర్చకులకు వేతనాలు పెంచుతామన్నారు. పోలవరం ప్రాజెక్టు పునరావాసం కోసం ప్రత్యేకంగా ఇంజినీరింగ్ విభాగం ఏర్పాటు చేసామన్నారు. అంతేకాకుండా ఈ విభాగంలో పోస్టుల భర్తీ చేస్తామన్నారు. సిఎం జగన్ ప్రతిపాదించిన తీర్మానాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన జిల్లాల్లో 13 డిప్యూటీ కలెక్టరుల పోస్టులను ఏర్పాటు చేస్తామన్నారు. ఎపి లోని అయిదు కొత్త వైద్య కళాశాలల్లో 706 పోస్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.బోధన కోసం 480 పోస్టుల భర్తీచేస్తామన్నారు. ఇందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.సున్నా వడ్డీ కింద రూ.1,350కోట్లు, జగనన్న విదేశీ విద్య తదితర పథకాలకు ఆర్థిక సాయం అందించేందుకు కేబినేట్ ఆమోదం తెలిపిందన్నారు,.20 యేళ్లు హక్కులు లేని అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.22ఏలో ఉన్న ఇనాం భూముల విషయంలో హక్కులు కల్పించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.20 ఏళ్లగా హక్కులు లేని అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తూన్నట్లు తెలిపారు.



## జగనన్న సురక్షతో అర్హులకు మేలుజరుగుతుంది - ఎంపిపి, జెడ్పిటిసిలు


అర్హులకు ధృవీకరణ పత్రాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**బత్తలపల్లి, జులై 12 ప్రభాతవార్త :** మండలవ్యాప్తంగా నిర్వహిస్తోన్నన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని ఎంపిపి బగ్గిరి త్రివేణి, జెడ్పిటిసి కోటి సుధలు అన్నారు. బుధవారం మండలంలోని అప్పరాశ్చెరువు సచివాలయం పరిధిలో సర్పంచు శారదమ్మ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, జెడ్పిటిసిలతోపాటు డిఎస్ఓ వంశీక్రిష్ణారెడ్డి, తహశీల్దార్ యుగేశ్వరీదేవిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయాల పరిధిలోని వాలంటీర్ల ద్వారా ధరఖాస్తు చేసుకోగానే వాటిని పరిశీలించి అప్పటికప్పుడే పరిష్కరిస్తున్నారన్నారు. సమస్యలు ఎక్కువగా వున్నవాటిని ఉన్నతాధికారుల పరిశీలన అనంతరం ధృవీకరణ పత్రాలు అందజేస్తున్నారన్నారు. అనంతరం సచివాలయాల పరిధిలో 936ధృవీకరణ పత్రాలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ దివాకర్, సివిడిటి శారద, వైకాపా మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ జయరామిరెడ్డి, వెంకటరంగారెడ్డి, కార్యదర్శి అలివేలుమంగమ్మ, విఆర్ఓ రవికాంత్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మేలుజాతి పశుగ్రాసాలతో పాలదిగుబడి అధికం


పశుగ్రాసంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడి

**బత్తలపల్లి, జులై 12 ప్రభాతవార్త :** పాడిరైతులు తమ పాలదిగుబడిని పెంచుకునేందుకు మేలుజాతి పశుగ్రగాసాలను పెంచుకుంటే మేలని ప్రాంతీయ పశువైద్యకేంద్రం ఏడి శ్రీనివాసులు రైతులకు వివరించారు. బుధవారం పశుగ్రాస వారోత్సవాలలో భాగంగా మండలకేంద్రంలోని పాడిరైతులకు పశుగ్రాసాల పెంపకం, వాడకం వివరాలు తెలియజేశారు. రైతులు మేలుజాతి పశుగ్రాసాలైన సూపర్‌నేపిర్, రెడినేపిర్‌లు తమ పొలంలో సాగు చేసుకోవడం వలన సంవత్సరం పొడవునా పచ్చిమేత లభిస్తుందన్నారు. పచ్చిమేపుతో పాలదిగుబడి అధికమవుతుందన్నారు. గడ్డికత్తిరించే యంత్రాలను ఉపయోగించి గడ్డి కత్తిరించి వేయడం వలన పశుగ్రాసం వృధా కాదన్నారు. సబ్సీడిపై త్వరలో పశుగ్రాస విత్తనాలు పశువైద్య కేంద్రానికి సరఫరా అవుతాయన్నారు. అంతకు ముందు రైతుభరోసా కేంద్రం పరిధిలోని రైతులకు పశుగ్రాససాగు, రకాలు, గడ్డికత్తిరించే యంత్రాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ వైద్యాధికారిణి దివ్య, సిబ్బంది సాల్మన్‌రాజ్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి కామ్రేడ్ వెంగమనాయుడు

### -సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో 26వ వర్ధంతి



కమ్యూనిస్టు దివంగత నేత పి.వెంగమనాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

**ఉరవకొండ, జూలై 12 ప్రభాత వార్త :** సీనియర్ కమ్యూనిస్టు నేత దివంగత పి. వెంగమనాయుడు పేదల పక్షపాతి అని ఆయన భౌతికంగా లేకపోయినా ఆయన చేసిన పోరాటాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని సీపీఐ పార్టీ ఉరవకొండ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున అన్నారు. పట్టణంలోని స్థానిక ఐదుకల్లు సదాశివన్ భవనంలో బుధవారం వెంగమనాయుడు 26వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జె.మల్లికార్జున మాట్లాడుతూ పేదలు, రైతులు, కార్మికులు, కూలీల హక్కుల కోసం వారి పక్షాణ పోరాడటానికి 1950లో కమ్యూనిస్టు పార్టీలో చేసి 1997 తాను తుదిశ్వాస విడిచే జూలై 12 వరకు కూడా అలుపెరుగని పోరాటాలు చేశారని కొనియాడారు. 20 సంవత్సరాలపాటు పార్టీ జిల్లా కార్యదర్శిగా పనిచేసి భూస్వాములకు, పెత్తందారులకు, రౌడీలకు, గుండాలకు వ్యతిరేఖంగా పోరాటాలు చేసి విజయం సాధించారన్నారు. ఉరవకొండ మండలం కౌకుంట్లలో జరిగిన భూ పోరాటంలో వెంగమనాయుడు కీలకపాత్ర పోషించారన్నారు. వారి పోరాటాలకు తలొగ్గే నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ స్వయంగా కౌకంట్లకు వచ్చి పేదలకు భూములును పంపిణీ చేశారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉరవకొండ, వజ్రకరూరు మండలాల కార్యదర్శులు తలారి మల్లికార్జున, సుల్తాన్, నాయకులు హనుమంతు, మహిళా సంఘం నాయకులు వన్నూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన బుద్ధి చెబుతాం

### -వైసీపీ స్టూడెంట్ యూనియన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి యం.జిలాన్‌బాషా


విలేఖరులతో మాట్లాడుతున్న వైసీపీ స్టూడెంట్ యూనియన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి యం.జిలాన్‌బాషా

**ఉరవకొండ, జూలై 12 ప్రభాతవార్త**

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన బుద్ది చెబుతామని వైసీపీ స్టూడెంట్ యూనియన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి యం. జిలాన్‌బాషా అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ గాంధిజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చారని ఆంధ్రప్రదేశ్‌లోని వాలంటీర్ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలుస్తుండగా వాలంటీర్లపై పవన్‌కళ్యాణ్ చులకనగా మాట్లాడుతూ ఆరోపణలు చేయడం అర్థరహితం అన్నారు. మహిళల మిస్సింగుల్లో వాలంటీర్ల పాత్ర ఉందని అటు మహిళలు, ఇటు వాలంటీర్లను కించపరిచేలా మాట్లాడటం దారుణమని ఆయనకు దమ్ముంటే మిస్ అయిన మహిళల వివరాలు బయట పెట్టాలన్నారు. తన తప్పును తెలుసుకొని పవన్‌కళ్యాణ్ వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## నాడు నానా హంగామాచేసి..నేడు నోరు మెదపడంలేదెందుకో..!

### -బార్ అండ్ రెస్టారెంట్ విషయంలో పంచాయతీ తీరుపై విమర్శలు

### -అందరూ సర్దుకుపోయారని వెల్లువెత్తుతున్న ఆరోపణలు



ఉరవకొండలోని బార్ అండ్ రెస్టారెంట్ (ఫైల్ ఫోటో)

**ఉరవకొండ, జూలై 12 ప్రభాతవార్త :** రెస్టారెంటు నిర్వహణకు మాత్రమే ట్రేడ్ లైసెన్సు ఇచ్చామని అనుమతి లేకుండా బార్ ఎలా నిర్వహిస్తారంటూ పట్టణంలోని గుంతకల్లు రోడ్డులో నూతనంగా ఏర్పాటైన బార్ అండ్ రెస్టారెంటుకు వెళ్లి నానా హంగామా చేసి ఉన్నఫలంగా దాన్ని మూయించిన ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ పెద్దలు, అధికారులు నేడు బార్ అండ్ రెస్టారెంటు 5 రోజుల క్రితం పునః ప్రారంభమైనా నోరు మెదపకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాడు ఇక్కడ బార్ అండ్ రెస్టారెంటు పెట్టాలంటే పంచాయతీ అనుమతి తప్పక తీసుకోవాలని, మీరు దరఖాస్తు చేసుకుంటే పంచాయతీలో సభ్యులతో చర్చించిన తరువాతే స్థానిక ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని అనుమతివ్వాలా లేదా అన్నది నిర్ణయిస్తామని తేల్చి చెప్పిన వారు నేడు నోరు మెదపకపోవడం బట్టి చూస్తే ఈ వ్యవహారంలో అందరూ సర్దుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులవద్ద పలు డిమాండ్లు పెట్టి నేరవేర్చుకున్నారు కనుకే ఆ విషయాన్ని పంచాయతీ పూర్తీగా మర్చిపోయిందని కొందరు సభ్యులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. తమ వద్ద ఎక్సైజ్‌శాఖ ఇచ్చిన బదిలీ ఉత్తర్వులు ఉన్నాయని అందుకే బార్ అండ్ రెస్టారెంటును ప్రారంభించామని ఇందుకోసం పంచాయతీ నుండి ప్రత్యేకించి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదని దాని యజమాని నాడు చెప్పగా అలా కుదరదని ఇప్పటి వరకు ఉరవకొండకు బార్ అండ్ రెస్టారెంటు లేదని గుంతకల్లు నుండి ఇక్కడికి మార్చుకొని నిర్వహిస్తామంటే మా అనుమతి తప్పనిసరని చెప్పిన పాలకవర్గ పెద్దలు, అధికారులు ఇప్పుడు కిమ్మనకుండా ఉండిపోవడంపై ఈ వ్యవహారంలో ఎవరికి ప్రయోజనం చూకూరింది? ఎవరు లబ్దిపొందారన్న విషయమై దుమారం చెలరేగుతోంది. నిబంధనల మేరకు బార్ అండ్ రెస్టారెంటు నిర్వహణకు పంచాయతీ అనుమతులే అవసరమైతే పాలకవర్గం, అధికారులు ఎప్పుడు అనుమతులిచ్చారో కూడా చెప్పలేని పరిస్థితుల్లో ఉండటం ఆరోపణలకు బలం చేకూరుస్తోంది.

**నోటీసు పంపుతున్నామన్న పంచాయతీ కార్యదర్శి:**

ఈ విషయమై మేజర్ పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్‌ను 'ప్రభాతవార్త' వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ అనుమతి లేకుండా బార్ కూడా నిర్వహిస్తుండటంపై దాని యజమానికి నోటీసు పంపుతున్నామన్నారు. నాడు సర్పంచ్, వార్డు సభ్యులు, స్థానికులు అభ్యంతరం చెప్పడంతోనే బార్ అండ్ రెస్టారెంటును నోటీసులిచ్చి మూయించామని ఇప్పుడు ఎవరూ పిర్యాదు చేయలేదన్నారు. అయినా నిబంధనలు అతిక్రమించారు కాబట్టి బార్ అండ్ రెస్టారెంటు యజమానికి నోటీసు జారీ చేస్తామన్నారు.

## డెంగ్యూ నివారణకు అందరూ కృషి చేద్దాం..!

### -కొనకొండ్లలో జరిగిన ర్యాలీలో పిలుపునిచ్చిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

### -వైద్యులు, సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచిన ఎమ్మెల్సీ


కొనకొండ్లలో డెంగ్యూ నివారణ మాసోత్సవాల ర్యాలీను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి


కరపత్రాలు విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

**ఉరవకొండ, జూలై 12 ప్రభాతవార్త** ప్రాణాంతకమైన డెంగ్యూ నివారణకు సమిష్టిగా అందరం కృషి చేద్దామని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి పిలుపునిచ్చారు. వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో బుధవారం స్థానిక సీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గంగాధర్ ఆధ్వర్యంలో డెంగ్యూ నివారణ మాసోత్సవాల్లో భాగంగా అవగాహన ర్యాలీ జరుగగా ఎమ్మెల్సీ ముఖ్య అతిధిగా హాజరై స్థానిక సీహెచ్‌సీ వద్ద జండా ఊపి ర్యాలీను ప్రారంభించారు. అనంతరం వైద్యులు, సిబ్బందితో కలిసి ఎమ్మెల్సీ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం కారణమయ్యే దోమలు మంచినీటిలో పెరుగుతాయి కాబట్టి వారానికి ఒకరోజు ఇంట్లో నీటిని నిల్వచేసే పాత్రలన్నింటినీ శుభ్రంగా కడిగి ఎండలో ఆరబెట్టాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యులు, సిబ్బంది సూచనలను తూచా తప్పకుండా పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఫీవర్ సర్వే పకడ్బందీగా జరిగేలా చూడాలని అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు భాగస్వాములు కావాలన్నారు. సర్వే పకడ్బందీగా జరిగేలా వైద్యులు, మండలస్థాయి అధికారులు పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి, ఎంపీడీఓ విజయలలిత, తహశీల్దార్ అనీల్‌కుమార్, ఈఓఆర్‌డీ, మాజీ ఎంపీపీ రామచంద్ర, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చుక్కలూరు వారిపల్లి గ్రామాన్ని సందర్శించిన డిఎంహెచ్‌ఓ

**శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), జులై 12, ప్రభాతవార్త**

బుక్కపట్నం మండలం పాముదుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మారుమూల గ్రామమైన చుక్కలూరు వారిపల్లి గ్రామాన్ని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.ఎస్.వి.కృష్ణారెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలకు అందుతున్న వైద్యసేవల గురించి ఆరా తీశారు. అలాగే కుటుంబ వైద్యవిధానంలో ప్రజలకు అందుతున్న సేవల గురించి పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం నిర్మాణంలో ఉన్న పాముదుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డా.జ్యోతి, డా.వెంకటనారాయణ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ అజీజ్ ఖాన్, ఫార్మసిస్ట్ హరినాథ్, ల్యాబ్ టెక్నీషియన్ కమలాకర్, హెల్త్ సూపర్ వైజర్ మల్లేశ్వరమ్మ, ఎంఎల్‌హెచ్‌పి మౌనిక, ఎఎన్ఎం అనిత, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.


నిర్మాణ దశలో ఉన్న నూతన భవనాన్ని పరిశీలిస్తున్న డిఎంహెచ్‌ఓ

## ఆర్‌టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించండి

### - ఎమ్మెల్యే దుద్దుకుంటకు ఎన్ఎంయుఎ వినతి


ఎమ్మెల్యే దుద్దుకుంటకు వినతిపత్రం అందిస్తున్న ఆర్.టి.సి కార్మికులు

**పుట్టపర్తిరూరల్,జులై 12, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా రిజనల్ కమిటీ ఆదేశాల మేరకు ఎపిపిటిడి ఆర్‌టిసి సత్యసాయి జిల్లాలోని ఆరు డిపోలో ఉన్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు, ఉద్యోగులు పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి బుధవారం ఆయన క్యాంప్ కార్యాలయం నందు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీసత్యసాయి జిల్లా ప్రజా రవాణ అధికారి మధుసూధన్ దృష్టికి జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యల మీద రీజనల్ కమిటీ నాయకులు పలుమార్లు వినతిపత్రం ద్వారా తెలియజేసినప్పటికీ సమస్యలను పరిష్కరించడంలో డిపిటిఓ పూర్తీగా విఫలమయ్యారన్నారు. సమస్యలను పరిష్కరించకపోగా, ఉద్యోగులపైన యూనియన్ నాయకులపైన కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆరు డిపోల ఉద్యోగులకు న్యాయంగా రావాల్సిన ఎఎస్ ఇంక్రిమెంట్‌లు, వాటి అరియర్‌లు, పిఆర్‌సి అరియర్‌లు ఇప్పించడం లేదని, చట్టానికి విరుద్ధంగా అధికపనులు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవే కాకుల ఇంకా వివిధ సమస్యలపై చొరవ తీసుకొని ఉద్యోగులపై సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరడం జరిగిందన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అతిత్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ నాయకులు రవితేజ, శ్రీమతి తిరుపతమ్మ, చంద్రాయుడు, డిపో, గ్యారేజ్‌నాయకులు శివశంకర్, బాబ్జాన్, ఎస్.వి.నారాయణ, నూర్‌మహమ్మద్, శివారెడ్డి, కొండకమర్ల శ్రీనివాసులు, డ్రైవర్ చెన్నప్ప, నాగరాజు, ఎ.ఆర్.చారి, లాజరయ్య, మెకానిక్ అల్లాబకాష్ తదితరలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ వాల్మీకిబోయ సంక్షేమం అభివృద్ది కార్పొరేషన్ చైర్మన్‌గా పొగాకు రామచంద్ర


పొగాకు రామచంద్ర (ఫైల్‌ఫోటో)

**పెనుకొండ, జులై 12 ప్రభాతవార్త**

రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తున్నట్లు మరోసారి రుజువైంది. పార్టీ ఆవిర్భావం నుంచి పెనుకొండ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న పొగాకు రామచంద్రకు బోయ, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్‌గా నియమించింది. పొగాకు రామచంద్ర స్వస్థలం శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండలం అమ్మవారి పల్లి గ్రామం, వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ పొగాకు రామచంద్ర రాష్ట్ర వ్యాప్తంగా 2014 సంవత్సరంలో రథయాత్ర చేపట్టారు. దీంతో పొగాకు రామచంద్ర వాల్మీకి, బోయలలో రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపబడ్డారు. వాల్మీకి, బోయ కులస్తులను రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ జాబితాలో చేర్చడానికి ఏక సభ్య కమిషన్‌ను నియమించింది. ఆ కమిషన్ నియామకంలో కూడా పొగాకు రామచంద్ర కృషి ఎంతో ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దగ్గర ఉన్న సాన్నిహిత్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాల్మీకి, బోయ నేతలను కలుపుకుని ముఖ్యమంత్రిని కలిసి వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని విన్నవించుకున్నారు. వాల్మీకి, బోయ కార్పొరేషన్ చైర్మన్‌గా పొగాకు రామచంద్రను నియమించడంతో రాష్ట్ర వ్యాప్తంగా వాల్మీకి, బోయ కులస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెనుకొండ నియోజకవర్గంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు, వాల్మీకి నేతలు పొగాకు రామచంద్రకు శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పదవి రావడానికి సహకరించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, గుమ్మనూరు జయరాం, ఉషాశ్రీ చరణ్‌లకు వైకాపా ముఖ్య నాయకులు చల్లపల్లి బాబురెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, మాలగుండ్ల శంకర్‌నారాయణలకుపొగాకు రామచంద్ర ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో వాల్మీకి/బోయల సంక్షేమం, అభివృద్ది కోసం కృషి చేస్తానని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేస్తానని, వాల్మీకి/బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడమే తమ ఆకాంక్ష అని పొగాకు రామచంద్ర తెలిపారు.

## టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదు - ఎంపిపి, జెడ్‌పిటిసి


కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్‌పిటిసి వసల్లి హనుమంతు

**విడపనకల్లు, జూలై 12 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ వారు తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రజల్లో తమ అస్తిత్వం ఎక్కడ కోల్పోతామో అన్న భయంతో వేంవమున్నావని మమ్ముల్లి గుర్తించండి అన్న కోణంలో తేదేపా చెందిన వారికి పథకాలు అందడంలేదంటూ సచివాలయాల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకు కౌంటర్‌గా విడపనకల్లు ఎంపిపి కరణం పుష్పావతి, జెడ్‌పిటిసి హనుమంతు మీడియా సమావేశం ఏర్పాటు చేసి తేదేపా నాయకులకు సవాల్ విసిరారు. వైసిపి ప్రభుత్వం నాలుగేళ్లలో గడేకల్లు గ్రామంలోని లబ్దిదారుల ఖాతాల్లో దాదాపు 28 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఇన్‌పుట్ సబ్సిడీ అందేవిధంగా క్రాప్ ఇన్సూరెన్స్ ద్వారా దాదాపు 5 కోట్ల రూపాయలకు పైగా రైతులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందన్నారు. అభివృద్ధి విషయానికి వస్తే నాడు - నేడు ద్వారా గ్రామాల్లోని పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయన్నారు. రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ సెంటర్లు, గ్రామ సచివాలయాల భవనాలు నిర్మించడం జరిగిందన్నారు. తేదేపా ప్రభుత్వం వున్న 14 ఏళ్లలో ప్రజలకు ఏమి చేశారని సవాల్ విసిరారు. మా ప్రభుత్వంలో ఏమి చేశామో ఆధారాలతో సహా ప్రజలకు అందుబాటులో వుంచామన్నారు. పంటల బీమా విషయానికి వస్తే వైసిపి వారికి మాత్రమే వచ్చాయని అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. తేదేపా వారికి పంటల బీమా ద్వారా దాదాపు లక్షల్లో వారి ఖాతాల్లో జమ కాలేదా ఇన్సూరెన్స్ జాబితా చూస్తే దాదాపు 70 శాతం లబ్దిదారుల జాబితాలో టిడిపి వారే వున్నారని వీరంతా తేదేపా పార్టీకి చెందిన వారు కారా అంటూ పంటల బీమా జాబితా చూపించారు. ఒకవేళ మేము పార్టీలు చూసి వుంటే మీరు అర్హత లిస్టులో వుండేవారా డబ్బులు జమ అయ్యేవా అందకు జగనన్న మా విశ్వన్న చెప్పినట్లు మేము పార్టీలు చూడలేదు కులాలు చూడలేదు, అర్హత వున్న ప్రతి ఒక్కరికి లబ్ది పొందేలా చేశామన్నారు. ఇప్పటికైనా మీ పద్ధతి మార్చుకుని జగనన్న ప్రభుత్వాన్ని, జగనన్నను చూసి ప్రజాసేవ ఎలా చేయాలో నేర్చుకోవాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, సర్పంచు సుశీల, ఎంపిటిసి ఓబులేసు, కరణం భీమరెడ్డి, ఉపసర్పంచు రాము, వైసిపి నాయకులు హంపయ్య, ఉమాశంకర్, మాల్యం ఎర్రన్న, కోనప్ప గారి జయరాముడు, అశోక్‌రెడ్డి, శశిరెడ్డి, ప్రసాద్, ఇతర వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ అభివృద్ధికి మరింత కృషి చేయండి


రికార్డులను తనిఖీ చేస్తున్న కార్యదర్శి

**తాడిమర్రి, జులై 12 ప్రభాతవార్త** మండల కేంద్రంలో గల గ్రంథాలయాన్ని బుధవారం ఆ శాఖ కార్యదర్శి టి.రమ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరనిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథ్యాలయానికి రావాల్సిన బకాయిలను రాబట్టాలని ఆమె తెలిపారు. అందుబాటులో ఉన్న పుస్తకాలను గ్రంథాలయానికి తెచ్చివాలని పాటకులను కోరారు. అవసరమైన రీడర్స్ అన్ డిమాండ్ రిజిస్ట్రార్లు నమోదు చేయాలని మరికొన్ని బుక్కులను కూడా తెప్పిస్తామన్నారు. గ్రంథాలయానికి నూతన భవనం నిర్మించాలని పాఠకులు కార్యదర్శిని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శీనానాయక్, గ్రంథాలయం పనితీరును ఆమెకు వివరించారు.


బళ్లారిలో రాహుల్‌గాంధీకి మద్దతుగా కాంగ్రెస్ నాయకుల మౌన ప్రదర్శన దృశ్యం

## మ్యూజియంకు మోక్షం ఎప్పుడో...

### - మ్యూజియం లేక ఆరుబయటే శిల్పకళ సంపద - కేంద్ర పురావస్తు శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల మట్టిలో కలసి పోతున్న పురాతన శిల్పకళ - కంబదూరు మల్లేశ్వర ఆలయానికి మ్యూజియంను ఏర్పాటు చేయాలని పర్యాటకుల డిమాండ్ - మ్యూజియం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించేది ఎన్నడో


మల్లేశ్వర ఆలయ శిల్పకళ దృశ్యాలు

**కంబదూరు,జూలై 11,ప్రభాతవార్త:**

కేంద్ర పురావస్తు శాఖ ఆధీనంలో కొనసాగుతున్న ఆలయాలకు దాదాపు అన్ని చోట్ల ప్రభుత్వాలు మ్యూజియంలను ఏర్పాటు చేసి ఉంటాయి. కానీ అనంతపురం జిల్లాలోని కంబదూరు పురాతన శ్రీ కమల మల్లేశ్వర ఆలయ అభివృద్ధి అంశానికి వచ్చే సరికి ఇది విరుద్దమని చెప్పవచ్చు. ఈ ఆలయం చుట్టూ అనేక పురాతన విగ్రహాలు ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల మట్టిలో కలసిపోతున్నాయి. మ్యూజియం లేకపోవడంతో శిల్పాలు ఎండకు ఎండి, వానకు తడసి కళ హీనంగా మారుతున్నాయి. విగ్రహాలు ఆలయ ఆవరణంలో ఉన్నప్పటికీ మ్యూజియం లేక వెలవెల బోతున్నాయి. కేంద్ర పురావస్తు శాఖ ఆధినంలో ఈ ఆలయం కొనసాగుతూ ఉన్నప్పటికి ఆలయ అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉందని పర్యాటకులు వాపోతున్నారు. అయితే ఈ ఆలయం గూర్చి కేంద్ర ప్రభుత్వానికి సరైన ప్రణాళిక పంపారా లేదా అనుమానాలు వ్యక్తం అవుతున్నయన్నారు. ఆలయంలో మైలిక సదుపాయలు లేక నానా ఇబ్బందులు పడుతున్నట్లు పర్యాటకులు తెలిపారు. మరొకవైపు ఇంతపెద్ద ఆలయానికి గార్డెన్, మ్యూజియం లేకపోవడం కేంద్రపురావస్తుశాఖ అధికారుల అలసత్వంమే కారణమనిభక్తులు మండిపడుతున్నారు. మ్యూజిచంలేక గతంలో అనేకపురాతన విగ్రహాలు దొంగలించబడ్డాయని ప్రజలుఅంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖఅధికారులు పురాతనసంపదను కాపాడే విధంగా మ్యూజియంఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని భక్తులు కోరుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై కేంద్ర మంత్రికి లేఖ రాస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు. ఏది ఏమైనా మల్లేశ్వర ఆలయానికి మ్యూజియంను ఏర్పాటు చేయాలని పర్యాటకులు డిమాండ్ చేస్తున్నారు.





## రాహుల్‌గాంధీపై బీజేపీ ద్వేషపూరిత రాజకీయంపై కాంగ్రెస్ ధర్నా

**బళ్లారి, జూలై12, ప్రభాతవార్త ;** ఏఐసీసీ నాయకుడు రాహుల్ గాంధీపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ద్వేషపూరిత రాజకీయం చేస్తుండడాన్ని వ్యతిరేకిస్తూ నగరంలోని విమ్స్ మెడికల్ కాలేజీ సమీపంలో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మౌన ప్రతిఘటన చేపట్టారు. రాహుల్‌గాంధీకి పరువు నష్టం కేసులో కోర్టు విధించిన శిక్ష, అనర్హతను కాంగ్రెస్ పార్టీతో పాటు దేశప్రజలు ఖండిస్తున్నారని, వారి పోరాటంపరంగా అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారని, రాహుల్‌గాంధీ ఒంటరి కాదు, దేశవ్యాప్తంగా అపారమైన ప్రజల అభిమానం ఉన్నదని, దేశంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా వెన్నంటి ఉన్నారని, కోట్లాది మంది ప్రజలు రాజకీయ సంబంధాలు లెక్కజేయకుండా న్యాయం కోసం జరిగే పోరాటంలో మీతో మేము ఉంటామని తెలిపినట్లు స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలిపారు. నేడు దేశవ్యాప్తంగా రాహుల్‌పరంగా కాంగ్రెస్ అన్నిచోట్ల నిరసన మౌన ప్రదర్శన చేపట్టిందని, బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దురాఘతాలను ప్రజలకు చాటిచెప్పే క్రమంలో కర్నాటక రాష్ట్రంలో రాజధాని బెంగళూరుతో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రతిఘటన చేపడుతున్నట్లు, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తాము మౌన ప్రదర్శనకు బైఠాయించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

## సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోండి

-జగనన్న ఆణిముత్యాలు అవార్డుల ప్రధానోత్సవంలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి


విద్యార్థినికు అవార్డును అందిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

**ఉరవకొండ, జూలై 12 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యతని స్తోందని సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు బాగా చదువుకొని భవిశత్తుకు బంగారుబాట వేసుకోవాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. వజ్రకరూరు మండల పరిధిలోని తట్రకల్లు గ్రామంలోగల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం జగనన్న ఆణిముత్యాలు అవార్డుల ప్రాధానోత్సవ కార్యక్రమం విద్యాలయం ప్రిన్సిపాల్ ధనలక్ష్మి అధ్యక్షతన జరుగగా ఆయనముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్బంగా 2022-23 విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో 592 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన కె.దివ్య, 498 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచిన చంద్రకళబాయి, 446 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచిన ప్రసన్న, నజూమలకు మెడల్స్, ప్రశంసాపత్రాలు, నగదు ప్రోత్సాహం అందించి సత్కరించారు. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ అవార్డులు పొందిన విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని ఇతర విద్యార్థులు కూడా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనీల్‌కుమార్, ఎంపీడీఓ విజయలలిత, ఎంఈఓ ఎర్రిస్వామి, వైసీపీ నాయకులు జయేంద్రరెడ్డి, సత్య, మధుసూదన్‌రెడ్డి, రామాంజినేయులు, పాపన్న, గురుప్రసాద్, వడ్డే గోవిందు, చుక్కరాజు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి కుటుంభ ఆత్మీయ సమ్మేళనానికి తరలిరండి


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**బత్తలపల్లి, జులై 12 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన వాల్మీకి కుటుంభ ఆత్మీయ సమ్మేళనానికి గ్రామస్థాయి నుండి వాల్మీకులు హజరు కావాలని శ్రీ సత్యసాయి జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు బోయ సాంబశివ వాల్మీకులను కోరారు. బుధవారం బత్తలపల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్టీ పునరుద్దరణ, భవిష్యత్తు కార్యాచరణ, వాల్మీకులు పడుతున్న స్థితిగతులపైన, రాజకీయ, విద్య, వైద్య, తదితర అంశాలపై ఏ విధంగా ముందుకు వెళ్లాలన్న దానిపైన సమావేశం వుంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు వాల్మీకి సోదరులు తప్పక హజరు కావాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రొఫెషనల్ కార్యదర్శి మోహన్, నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసులు, యుగంధర్, సురేష్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఆర్బీకేల నిర్వహణ వుండాలి


ఆర్బీకేలో రికార్డులు పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

**బత్తలపల్లి, జులై 12 ప్రభాతవార్త :** మండలంలోని పంచాయితీలలో ఏర్పాటు చేసిన ఆర్బీకేల పనితీరు పకడ్బందీగా వున్నప్పుడే రైతులకు మేలైన సేవలు అందుతాయని విజిలెన్స్ సబ్‌ఇన్స్పక్టర్ శేషగిరి, విజిలెన్స్ అగ్రికల్చర్ అధికారి వాసుప్రకాష్‌లు అన్నారు. బుధవారం వారు ఏఓ ఓబిరెడ్డితో కలసి మండలంలోని పోట్లమర్రి, తంభాపురం ఆర్బీకేలను తనిఖీ చేశారు. ఈ సందర్బంగా వారు రైతులకు సబ్సీడీపై అందిస్తున్న విత్తనాలు, రసాయనిక ఎరువుల రిజిస్టర్లను రిశీలించారు. ఆర్బీకేలలో రైతులకు అందుతున్న సేవలను రైతులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్డీకేల ద్వారా రాబోయే రోజులలో మరింత మెరుగైన సేవలు, సలహాలను రైతులకు అందివ్వాలన్నారు. ఆర్బీకేల పనితీరు బాగుందని కితాబునిచ్చారు. ఈ తనిఖీలలో సచివాలయ అగ్రికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే వైకాపా ప్రభుత్వ ధ్యేయం..!

-రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి


శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ

**ఉరవకొండ, జూలై 12 ప్రభాతవార్త :** రైతుల సంక్షేమమే వైకాపా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం గంజికుంట గ్రామంలో 21.8 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్బంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాన్ని పండుగ చేయాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఉన్న ఊళ్లోనే విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు, ఇతరత్రా వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నారన్నారు. ప్రకృతి వైపరిత్యాలు, ఇతరత్రా కారణాలతో పంటలకు నష్టం వాటిల్లితే ఏ సీజన్‌లో పంట నష్టం జరిగితే అదే సీజన్‌లో పంటనష్టం, బీమా అందిస్తున్నారన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటిస్తూ ప్రభుత్వం ద్వారా కొనగోలు చేస్తూ రైతులను ఆదుకొంటున్నారని అన్నారు. అందరి సంక్షేమం కోరే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిను ఆశీర్వదించాలని కోరారు.

**గంజికుంట-ఉరవకొండ, తట్రకల్లు-ఉరవకొండ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్సీ:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా 60 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన గంజికుంట-ఉరవకొండ, 62 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన తట్రకల్లు-ఉరవకొండ బీటీ రోడ్లను ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ప్రారంభించి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల రూపురేఖలు మారిపోతున్నాయని గ్రామీణ రోడ్లు బాగుపడ్డాయన్నారు. సంక్షేమ, అభివృద్ధికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలలిత, తహశీల్దార్ అనీల్‌కుమార్, మండల ఇంజనీర్ మధుభూషణ్, ఎంఈఓ ఎర్రిస్వామి, వైసీపీ నాయకులు ప్రసాద్‌రెడ్డి, జయేంద్రరెడ్డి, సత్య, మధుసూదన్‌రెడ్డి, రామచంద్ర, పాపన్న, రామాంజినేయులు, గురుప్రసాద్, తిప్పన్న, ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి

- 17 మంది పేకాట రాయుళ్లపై కేసు నమోదు
- రూ.1,49,000 స్వాధీనం చేసుకున్న పోలీసులు


పట్టుబడిన పేకాటరాయుళ్లు

**మడకశిర టౌన్, జులై 12 ప్రభాతవార్త :** పేకాట స్థావరంపై పోలీసులు కొరడా జులిపించారు. బుధవారం మడకశిర మండలం బులసముద్రం గ్రామ సమీపంలో రైతుల పొలంలో పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు మెరుపు ద్వారా చేశారు. సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేశారు. 17మంది పేకాటరాయులను అదుపులోకితీసుకున్నారు. పేకాట రాయుల నుంచి 1,49,000 వేల రూపాయలతో నగదుతోపాటు 20 సెల్ ఫోన్‌లను 13 ద్విచక్ర వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు సి.సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ సురేష్‌బాబు మాట్లాడుతూ.. మడకశిర నియోజకవర్గంలో మట్కా, క్రికెట్ బెట్టింగ్, పేకాట ఎక్కడ అడిగిన ఉపేక్షించేది లేదని ప్రకటించారు. పేకాట వల్ల కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు తలెత్తి ప్రాణాలు కోల్పోయే వరకు వస్తుందన్నారు. గ్రామాల్లో ఎక్కడ పేకాట ఆడిన పోలీసులకు సమాచారం అందిస్తే వారిని పట్టుకుని కేసులు నమోదుచేస్తామని ఆయనతెలిపారు. పేకాట ఆడకుండా గ్రామస్తులు, మహిళలు పోలీసులకుసహకరించాలని సూచించారు. పోలీసులకు సమాచారం అందించిన వారి పేర్లను గుట్టుగా ఉంచుతామని ఆయన తెలిపారు.

## బేలోడు రైతు భరోసా కేంద్రాన్ని ఆకస్మిక తనఖీ చేసిన జిల్లా అధికారి


రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

**గుమ్మగట్ట, జూలై 12,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బేలోడు రైతు భరోసా కేంద్రాన్ని జిల్లా వ్యసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ ఆకస్మికంగా తనఖీ చేశారు. ఇందులో రైతులకు అందుతున్న పథకాలు గురించి సమీక్షించడం జరిగింది. అలాగే రైతు భరోసా కేంద్రాలలో సిబ్బంది అందరూ కూడా అందుబాటులో ఉండి రైతులకు తోడ్పాటుగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మణ్ నాయక్, మండల వ్యవసాయ అధికారి మరియు రైతు భరోసా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు కావాలని అడగడానికి వస్తే అడ్డగించారు

**అమరాపురం, జూలై 12,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి కలవడానికి పుల్లికుంట గ్రామానికి చెందినమహిళలు అమరాపురంకు వస్తుండగా పోలీసులు అడ్డుకున్నట్లు సోషియల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ గ్రామానికి అమరాపురం నుండి తారు రోడ్డు వేయడానికి గత నాలుగు సంవత్సరాల క్రితం ఉన్న రోడ్డును పికివేసి రోడ్డు వేయకుండా వెనక్కు పోవడంతో ఈ విషయాన్ని ఎమ్మెల్యే తిప్పేస్వామి వివరించడానికి వస్తున్న మహిళలను అడ్డుకోవడం సమంజసమా అని ప్రజలు చర్చించుకోంటున్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ప్రజల కోసమేనని చెప్పున్నారే కానీ సమస్యలను తెలుసుకోవడం లేదని ప్రజలు చర్చించుకోవడం గమన్హాం.

## వాలంటీర్లను విమర్శించిన పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మ దగ్ధం


దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న దృశ్యం

**అమరాపురం, జూలై 12,ప్రభాతవార్త:** మండల పరిధిలో హేమావతి గ్రామం నందు వాలంటీర్లను విమర్శించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మను బుధవారం సాయత్రం వాలంటీర్లు, ప్రజా ప్రతినిధులు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమం నందు ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపిపి కృష్ణమూర్తి, జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, సచివాలయ మండల ఇంచార్జ్ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ తిప్పేస్వామి, ఆలయ కమాటీ చైర్మన్ మంజునాథ్, మైనార్టీ నాయకులు మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు విశ్వసంగా సేవ సేస్తున్న వాలంటీర్లను విమర్శించడం పవన్ కళ్యాణ్ బహిరంగా క్షమాపణ చేప్పాలని ఎంపీపీ ఈరన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొన్నారు.

## శుద్దజల త్రాగునీటిని ప్రజలకు ఇవ్వండి

- టీడీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్


మూత పడిన శుద్దజల ప్లాంట్ దృశ్యం

**అమరాపురం, జూలై 12,ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా గత టీడీపీ హయాంలో ప్రజలకు ఫ్లోరైడ్ రహిత త్రాగునీరు అందిచాలనే ఉద్దేశంతో మాజీ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు కోట్లది రూపాయలు వెచ్చించి వాటక్ ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు టీడీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్ తెలిపారు. వై కాపా ప్రభుత్వం వచ్చినప్పుటి నుండి మండల కేంద్రమైన అమరాపురం నందు బస్టాండ్ ఆవరణంలో ఉన్న శుద్దజల ప్లాంట్‌ను మూసివేయడం జరిగందని ఈయన పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్య వంతమైన జీవితాన్ని దగపడానికి శుద్ధమైన త్రాగునీరు ఆవసరమని అలాంటి ప్లాంట్‌ను మూత వేసి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా ప్రజా ప్రతినిధులు విచ్చేయడం అస్యస ప్ందంగా ఉందన్నారు. కోట్లది రూపాయలు వెచ్చించి గ్రామములో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలను తక్షనమే అధికారులు స్పందించి శుద్ధజల ప్లాంట్లను ప్రారంభించాలని లేనిచో టీడీపీ ఆధ్వర్యంలో అందోళన చేస్తామని ఈయన పేర్కొన్నారు.

## జగనన్న సురక్ష పేదలకు శ్రీరామరక్ష

- మండల ప్రత్యేక అధికారి చాంద్ బాషా


జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

**ధర్మవరం, జూలై 12,ప్రభాతవార్త:** జగనన్న సురక్ష పేదలకు శ్రీరామరక్ష అని మ ండల ప్రత్యేక అధికారి చాంద్ బాషా పేర్కొన్నారు. ఈ సందర్బంగా బుధవారం మండల పరిధిలోని ఏలుకుంట్ల, నేలకోట పంచాయతీలలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమానికి వారు ముఖ్య అతిధులుగా విచ్చేశారు. ఆ గ్రామాల సర్పంచ్‌లు ప్రవీణ గోపిరెడ్డి, రమీబాయి, ఎంపిటిసి సభ్యులు మాధవి అధ్యక్షులుగా నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రత్యేక అధికారి చాంద్ బాషా మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతి నిధులు అందరూ కలసి ఇంటింటికి తిరిగి, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న 11 రకాల సర్వీసులను గూర్చి వివరించి, అవగాహన చేసి, వారి ద్వారా అర్జీలను తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం మూడు గ్రామ సంచాయతీలకు కలసి 610 సర్వీసులను పూర్తి చేయడం జరిగిందని, తదనంతరం సర్టిఫికెట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మమతా దేవి, సౌజన్యకుమారి, గ్రామ పేద్దలు ఓబిరెడ్డి, వెంకటేష్ నాయక్, కేశవ, గ్రామ ప్రజలు ప్చాయతీ కార్యదర్శి చంద్రిక, మురళితో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవాడ వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకుంటాం

- ఆధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**ధర్మవరం, జూలై 12,ప్రభాతవార్త:** విజయవాడ వ్యాపారస్తులు అవినాష్ గుప్తా, నాగేశ్వరరావు చేతిలో దాడికి గురైన ధర్మవరం వస్త్ర వ్యాపారస్తులైన కోటం ఆనంద్, గిర్రాజు శశిధర్‌లకు అండదండగా తాము ఉంటామని, భయపడాల్సిన పని లేదని దాడి చేసిన వారిపై కఠినంగా శిక్షించే విధంగా చర్యలు చేపడతామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పోరేషన్ చైర్‌పర్సన్ బడి గింజల విజయలక్ష్మి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడిగింజల చంద్రమౌళి పేర్కొన్నారు. ఈ సందర్బంగా బుధవారం పట్టణంలోని బాధితుల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించి ధైర్య చెప్పడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న లేపాక్షి ఎంపోరియంలో వీరికి కౌంటర్లను ఏర్పాటు చేసి, చేనేతలు చేసిన చీరలను విక్రయిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ విషయంపై ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చూపిన చొరవకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ధర్మవరం వ్యాపారస్తులు ఎవరు కూడా అధైర్య పడవలసిన అవసరం లేదని ఈ ప్రభుత్వం మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ సెంట్రల్ గవర్నర్ కమిటి మెంబర్ గిర్రాజు నగేష్, పుట్లూరు రామకృష్ణ, తోగటి వీర క్షత్రియ సంఘం రాష్ట్ర నాయకులు ఎం, చంద్రప్ప, ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఆంధ్ర రీజియన్ పుష్పుండ మహర్షి గురువు, గురు పీఠం చేనేత నాయకులు ఏపీ హెచ్ డి సి అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ రామకృష్ణ, అనంతపురం లేపాక్షి ఎంపోరియం మేనేజర్ శ్రీనివాసులు, సిబ్బంది సురేష్, కాటమయ్య, తోలుబొమ్మల హస్త కళాకారుల రామాదాసు పలువురు చేనేతలు పాల్గొన్నారు.

## కష్టాల్లోవున్న మా కుటుంబానికి అండగా నిలిచింది ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

- భర్త చనిపోతే కనీసం పరామర్శించేందుకు కూడా విశ్వేశ్వరరెడ్డి రాలేదు - ఎమ్మెల్సీ సమక్షంలో సీయంతో నా బాధ చెప్పుకోవడంతోనే ఆర్థిక సాయం


విలేఖరులతో మాట్లాడుతున్న పెద్ద కౌకుంట్ల గ్రామానికి చెందిన మహిళ కల్పన

**ఉరవకొండ, జూలై 12 ప్రభాతవార్త :** అర్థాంతరంగా భర్త చనిపోయి అష్టకష్టాలు పడుతున్న మా కుటుంబానికి ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి నెలనెలా డబ్బు సాయం చేస్తూ అండగా నిలిచారని ఆయన చొరవ కారణంగానే తనకు ప్రభుత్వం ద్వారా 2 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కనీసం ఎలా ఉన్నారని ఏ రోజూ పరామర్శించింది కూడా లేదని మండల పరిధిలోని పెద్దకౌకుంట్ల గ్రామానికి చెందిన మహిళ కల్పన స్పష్టంచేశారు. బుధవారంపట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తన భర్త సిద్దయ్య వైసీపీకు వీరాభిమాని అని తమస్థలంలోనే వైఎస్సార్‌విగ్రహం సైతం పెట్టుకున్నామని రెండు సంవత్సరాల క్రితం ఆయన చనిపోయాడన్నారు. అయినా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆయన్ను చూడటానికి కూడా రాలేదని, ఆదుకోలేదన్నారు. మాకష్టాలను ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డికు వివరిస్తే ఆయన ఎంతో గొప్ప మనసుతో రెండేళ్ల నుంచి నేటి వరకు కూడా తమకు నెల నెలా డబ్బు సాయంచేస్తూ ఇంటిఅవసరాలను తీర్చుతున్నారన్నారు. అంతే కాకుండా మాకుటుంబ కష్టాలను సీయందృష్టికి తీసుకెళ్లాలని రెండుసార్లు విజయవాడకుతీసుకెళ్లి పార్టీపెద్దలను కలిసేఅవకాశం కల్పించారన్నారు. ఈక్రమంలోనే ఈనెల 8న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి కళ్యాణదుర్గంకు రాగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, యువనేత వై.భీమరెడ్డి తనను సీయంతో మా బాధను చెప్పుకునే అవకాశం కల్పించారన్నారు. దీంతో సీయం స్పందించి సాయం అందించాలని కలెక్టర్‌కు అక్కడికక్కడే ఆదేశించారని దీంతోనే మంగళవారం కలెక్టర్ గౌతమి తనకు 2లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించారన్నారు. అయితే ఒక పత్రికలో మాత్రం మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కృషితోనే తనకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందిందని అసత్యాలు రాయడం జరిగిందని ఇది ఎంతవరకు సమంజసం అన్నారు. మేము ఉన్నామో లేదో పట్టించుకోని వ్యక్తి మాకు సాయం అందేలా చేశాడని లేనిది ఉన్నట్లు ఎలా రాస్తారని ప్రశ్నించారు. మా కుటుంబానికి కనిపించే దైవం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అని చేయని సాయం చేసినట్లు ఇలా రాయించుకోవడం మాజీ ఎమ్మెల్యేకు సమంజసం కాదని ఆయనకు తన పేరు ఎత్తే అర్హత కూడా లేదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఆమిద్యాల ఎంపీటీసీ దబ్బర వెంకటేశులు, ఆమిద్యాల చెన్నారెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పయ్య, చిన్నముష్టూరు ఎర్రిస్వామి, అర్జున్, కోనాపురం హనుమంతు, బి.విజయ్‌కుమార్, దుద్దేకుంట సూరి, మాలాపురం కేశన్న, పాల్తూరు మాలింగ, ఎ.రఘు, రామకృష్ణ, సత్యప్ప, గణేష్, రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

## వాల్టా చట్టానికి స్వస్తి పలకండి

**అగళి, జులై 12 ప్రభాతవార్త :** మండలంలో ఐదారు పంచాయితీల్లో వాల్టాచట్టం అమలులో ఉన్నందున రైతన్నలు ఇబ్బందులకు గురవుతున్నారు. నీరు-చెట్టు-భూమి వాల్టా అనగా.. భూ గర్భ జలాలు అడుగంటిన చోట బోర్లు తవ్వకూడదని ప్రభుత్వం నిషేదించడం జరిగింది. శాటిలైట్ పిక్చర్ ద్వారా రపదేశాలను గుర్తించి డార్క్ ఏరియాగా తీర్మానించింది. అక్కడ వాల్టాచట్టాని పెట్టడంద్వారా బోర్లుతవ్వాలంటే రైతులకు ఇబబ ందికర పరిస్థితి. గతఏడాది సంవృద్దిగా వర్షం కురిసిననందున భూగర్భజలాలు పెరిగాయి. ఆయాప్రాంతాల్లో సంబంధిత అధికారులు పరిశీలించి భూ గర్బ జలాలు ఉన్న చోట వాల్టాచట్టాన్ని ఎత్తివేయాలని మండలంలోనిరైతులు కోరుతున్నారు. బోర్లుతవ్వించాలంటే రైతులుఇబ్బందులు పడుతున్నారు. ఈప్రాంతంలో వక్కతోట, కొబ్బరి, మల్బరి, పండ్ల తోటలకు నీరు కావాలంటే బోర్ల తవ్వకం తప్పనిసరి కానీ వాల్టాచట్టం ఉన్నందున ఆయాప్రాంతాల్లో బోర్లు తవ్వడానికి వీలు లేదు. కావున సంబంధిత అధికారులు చొరవ తీసుకుని వాల్టాచట్టాన్ని తొలగిస్తే రైతులు ఆయా ప్రాంతాల్లో బోర్లు తవ్వించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఎన్నో ఏళ్లుగా పెంచి పోషించిన తోటలను రక్షించుకోవచ్చు. అందుకే వాల్టాకు టాటా చెప్పాలని రైతులు కోరుతున్నారు.

## గుత్తి రైల్వేషెడ్‌ను తనిఖీ చేసిన ఏజిఎం


ఇంజన్లను ఏజిఎం ప్రారంభిస్తున్న దృశ్యం

**గుత్తి, జూలై 12 ప్రభాతవార్త :** గుత్తి పట్టణంలోని రైల్వేడీజిల్‌షెడ్‌ను బుధవారం దక్షిణమధ్యరైల్వే ఏజిఎం ధనుంజయ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన ఆర్‌హెచ్‌ఓ డిపోను, ప్లాట్‌ఫారంను, సిఎండబ్ల్యు డిపోను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వ్యాప్ కోటెక్ ఇంజన్లను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం షెడ్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్బంగా వైకాపా పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా, రంగనాయకులు, నిర్మలారెడ్డి, తదితరులు ఆయనను కలిసి హాల్టింగ్‌లేని రైళ్లను ఆపాలని, మళ్లించిన రైళ్లను గుత్తిమీదుగా నడపాలని వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిఎంఇ సీతల్‌బంచనాల్, గుంతకల్లు ఎడిఆర్‌ఎం సుధాకర్, డిఓఎం శ్రవణ్‌కుమార్, సీనియర్ డిఎంఇ సందీప్‌కుమార్, స్థానిక సీనియర్ డిఎంఇ రమేష్, రాజేంద్రప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన పశుగ్రాసంతో అధికపాల దిగుబడి

-పశుగ్రాస వారోత్సవాల్లో పశుగ్రాసాల ప్రాముఖ్యత


మాట్లాడుతున్న పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ సుబ్రమణ్యం

**విడపనకల్లు, జూలై 12 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని పశువైద్యశాలలో పశుగ్రాస వారోత్సవాలను పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ జి.వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనంతపురం జిల్లా పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ సుబ్రమణ్యం హాజరై మాట్లాడారు. జూలై 7 నుండి 14వతేదీ వరకు పశుగ్రాస వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగానే గ్రామంలోని రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి రైతు పంట వేసే ప్రతి ఎకరంలో కనీసం పది సెంట్లలో పశుగ్రాసం వేయాలన్నారు. ఇలా చేయడం వల్ల పాడి పశువులకు దాణా కొరత వుండదని ఖర్చు మిగులుతుందని దీంతో పాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. పాడి ఆవులకు పచ్చిమేత వేయడం వల్ల అధిక పాల ఉత్పత్తులు సాధించవచ్చని పేర్కొన్నారు. పశువైద్యశాల ఆవరణలో ఏపిబిఎన్, సిఒ-3, రెడ్ నేపియర్, సూపర్ నేపియర్, అలసంద, సైతం వంటి వివిధ గడ్డిరకాల పశుగ్రాసవిత్తనాలను ప్రదర్శించారు. పశుసంవర్ధకశాఖ ద్వారా 75 శాతం సబ్సిడీతో అందిస్తున్న పశుగ్రాస విత్తనాలను ప్రతి రైతుకు రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో వుంచినట్లు తెలియచేశారు. అనుకూల వాతావరణ పరిస్థితులు ఎదురైనప్పుడు పశుగ్రాసం కొరతను నివారించేలా చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. పశుగ్రాసం దాణా మృతంను సబ్సిడీతో కావాల్సినవారు రైతుభరోసా కేంద్రాల్లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కృత్రిమ గర్భదారణ ద్వారా పుట్టిన గీర్ జాతి లేగదూడులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఏడబ్లు డాక్టర్ రంగస్వామి, డాక్టర్ వెంకటేశ్వరనాయక్, డాక్టర్ నాగార్జునరెడ్డి, పశువైద్యులు డాక్టర్ నరేష్, డాక్టర్ వెంకటేశ్వరశర్మ, డాక్టర్ గోల్డ్‌స ్మన్, సిబ్బంది ప్రత్యూష, అమ్రూనాయక్, సురేష్, పశుపోషకులు, రైతులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి సహకారంతో తాగునీటి సమస్యకు పరిష్కారం


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంఎల్‌సి వై.శివరామిరెడ్డి

**విడపనకల్లు, జూలై 12 ప్రభాతవార్త :** మండలంలోని హావళిగి గ్రామంలో దాదాపు రెండు సంవత్సరాలుగా నేసేపేట గౌరవమ్మ కొండ కాలనీవాసులు తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ఎంఎల్‌సి వై.శివరామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి నూతన పైపులైన్ ఏర్పాటు చేసి తాగునీటి సమస్యకు పరిష్కారం చూపారు. దీంతో కాలనీవాసులు బుధవారం ఎంఎల్‌సి చేతుల మీదుగా తాగునీటి కొళాయిలను ప్రారంభించారు. కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాముడెడ్డి, డిష్ హనుమంతరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, యుగంధర్‌రెడ్డి, లోకేష్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, జెసిబి నరసింహులు, గోపాల్, భూమ వన్నూరుస్వామి, ఓబులేసు, వెంకటేష్, పూజారి సుంకన్న, జెసిబి చంద్ర, మడకశిర, భూమ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## వాటర్‌ప్లాంట్లను తనిఖీ చేసిన కమీషనర్


వాటర్‌ప్లాంట్లను కమీషనర్ తనిఖీ చేస్తున్న దృశ్యం

**గుత్తి, జూలై 12 ప్రభాతవార్త :** గుత్తి మున్సిపల్ పరిధిలోని వాటర్‌ప్లాంట్లను బుధవారం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన ఏ-1 వాటర్‌ప్లాంట్, సూర్య వాటర్‌ప్లాంట్, పొన్నా వాటర్‌ప్లాంట్‌లను పరిశీలించారు. ఫుడ్ సేఫ్టీ అథారిటీ వారి సర్టిఫికెట్లు, మున్సిపల్‌లైసెన్స్, ఎన్‌ఒసి, వాటర్ టెస్టింగ్ సర్టిఫికెట్లను కార్యాలయంలో అందచేయాలని వారికి సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జనసేనాని మాటలను వక్రీకరించడం తగదు


జనసేన నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, జూలై 12 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా వున్న వాలంటీర్ల గౌరవంకై జనసేనాని పవన్‌కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు వారి స్థాయిని పెంచడమే తప్పా కించపరచడానికి కాదని జనసేన పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పాటిల్ సురేష్‌రాయల్, చిన్నవెంకటేష్‌లు పేర్కొన్నారు. జనసేన పార్టీ దిష్టిబొమ్మ దహనం చేసిన గాంధీచౌక్ వద్ద పాలాభిషకం చేయడానికి వెళుతున్న జనసేన నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విడుదలైన వారు విలేకరులతో మాట్లాడుతూ వాలంటీర్లు కేవలం 5 వేల రూపాయల కోసం ఒక పార్టీకి బానిసల్లా పనిచేయరాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయగడ్డ బ్రహ్మయ్య, వెంకటపతినాయుడు, కృష్ణమూర్తి, హేమంత్, కార్తీక్, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంగమనాయుడు వర్ధంతి


సిపిఐ నేతకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**గుత్తి, జూలై 12 ప్రభాతవార్త :** పట్టణంలో బుధవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ సీనియర్ నేత కామ్రేడ్ వెంగమనాయుడు 26వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చీమలవాగుపల్లి గ్రామానికి చెందిన ఆయన దశాబ్దాలుగా భూపోరాటం నిర్వహించి పేదలకు భూ పంపిణీ, ఇంటి పట్టాల కోసం ఉద్యమించారని వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో పార్టీ మండల కార్యదర్శి రామదాసు, సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి, షఫి, వెంకటరాముడు, మహమ్మద, నజీర్, రజాక్, రామకృష్ణ, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## బూదగవిలో ఉరివేసుకొని యువకుడి ఆత్మహత్యా యత్నం

- పరిస్థితి విషమం, జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలింపు

**ఉరవకొండ, జూలై 12 ప్రభాతవార్త**

మండల పరిధిలోని బూదగవి గ్రామానికి చెందిన బోయ అనీల్ అనే యువకుడు బుధవారం సాయంత్రం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యా యత్నం చేశాడు. పోలీసులు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే..డిగ్రీ వరకు చదివి తండ్రికు చేదోడు వాదోడుగా ఉంటున్న అనీల్ కుటుంబ సమస్యలతో జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకోగా గమనించిన స్థానికులు గమనించి అతన్ని హుటాహుటిన ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచనల మేరకు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు.

## ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం

-కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, జూలై 12 ప్రభాతవార్త



పథకాలను వివరిస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లిలో బుధవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో ప్రతి ఇంటికి వెళుతూ ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకున్నారు. అవ్వాతాతలను ఆప్యాయ ంగా పలకరిస్తూ ఫించన్లు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు నవరత్న సంక్షేమ పథకాలను అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని రకాల తోడ్పాటునందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వారికి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## జగనన్న లేఅవుట్‌లో గృహ నిర్మాణ పనుల పరిశీలన

యాడికి, జూలై 12 ప్రభాతవార్త



జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న అధికారులు

మండల కేంద్రంలోని పిన్నేపల్లి రోడ్డు సమీపంలోని జగనన ్న లేఅవుట్‌లో బుధవారం హౌసింగ్ ఏఇ ప్రశాంత్‌కుమార్ గృహ నిర్మాణ పనులను పరిశీలించారు. యాడికిలో 450 మంది లబ్దిదారులు ఈ పథకానికి అర్హులు కాగా పిన్నేపల్లి రోడ్డులో 350 మంది, చందన రోడ్డులో 100 మంది లబ్దిదారులు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఆయనతో పాటు యాడికి గ్రామ పంచాయతీ ఇఒ ఎర్రిస్వామి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదల ఆశాజ్యోతి వెంగమనాయుడు



వెంగమనాయుడు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

యాడికి, జూలై 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు సమీపంలోని వెంగమనాయుడు కాలనీలో బుధవారం వెంగమనాయుడు 26వ వర్ధంతి వేడుకలను సిపిఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంగమనాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సిపిఐ తాడిపత్రి నియోజకవర్గం సహాయ కార్యదర్శి వెంకటరాముడుయాదవ్ మాట్లాడుతూ నిరుపేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం 1972 నుండి 1992 వరకు జిల్లా కార్యదర్శిగా పనిచేస్తూ ఎన్నో భూపోరాటాలు చేసి భూమిలేని నిరుపేదలకు భూములు పంపిణీ చేశారన్నారు. కమ్యూనిస్టు పార్టీ స్ఫూర్తితో వెంగమనాయుడు నిరుపేదల అభ్యున్నతి కోసం చేసిన పోరాటాలు, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళతామన్నారు. సిపిఐ పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, మండల నాయకులు వడ్డె రాముడు, గరిడి శివన్న, బండారు రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన



మాట్లాడుతున్న ఎంపిడిఒ యోగానందరెడ్డి

పుట్లూరు, జూలై 12 ప్రభాతవార్త

మండలంలోని మడుగుపల్లి సచివాలయంలో బుధవారం మడుగుపల్లి, వెల్లుట్ల గ్రామ సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లతో పాటు మడ్డిపల్లి సచివాలయంలో మడ్డిపల్లి, కుమ్మనమల సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లకు జగనన్న సురక్ష కార్యక్రమంపై ఎంపిడిఒ యోగానందరెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మడ్డిపల్లి, కుమ్మనమల సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు గురువారం నుండి 7 రోజుల పాటు ఇంటింటి సర్వే నిర్వహించాలన్నారు. 20వతేదీన ఆ సచివాలయంలో జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మడుగుపల్లి, వెల్లుట్ల గ్రామ సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు ఈ నెల 15 నుండి సర్వే ప్రారంభించాలన్నారు. 22న జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. సర్వేలో భాగంగా అన్ని కుటుంబాల సర్వే చేయాలన్నారు. ఆయా కుటుంబాల్లోని సభ్యులకు అర్హతలు వుండి ప్రభుత్వ పథకాలు రాకపోతే తెలుసుకుని పరిష్కరించాలన్నారు. 11 రకాల సర్టిఫికెట్లు ఏవైనా అవసరం వుంటే నమోదు చేసుకుని వాటిని క్యాంపులో ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలియచేశారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు పురస్కారాలు



పురస్కారం అందచేస్తున్న దృశ్యం

పుట్లూరు, జూలై 12 ప్రభాతవార్త

ఈ ఏడాది 10వతరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మండల కేంద్రంలోని జెడ్‌పి హైస్కూల్‌లో బుధవారం తాడిపత్రి పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో నగదు పురస్కారాలను అందచేశారు. ఇందులో భాగంగా పల్లవి అనేవిద్యార్థిని 10వ తరగతి ఫలితాల్లో 600/516 మార్కులు సాధించడం పట్ల విద్యార్థినికి 8 వేల రూపాయల నగదు పురస్కారాన్ని అందచేశారు. అదేవిధంగా శ్రావణి అనే విద్యార్థిని 600/496 మార్కులు సాధించడం పట్ల 6 వేల రూపాయల నగదు పురస్కారాన్ని అందచేశారు. ఈ కార్య క్రమంలో పెన్షనర్ల సంఘ అధ్యక్షులు కత్తి లక్ష్మీనారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, పెన్షనర్లు వీరారెడ్డి, ఆదినారాయణస్వామి, కుళ్లాయిరెడ్డి, అశ్వర్థరెడ్డి, గోపాల్‌రెడ్డి, సేతు, పుల్లారెడ్డి, వెంకటరామయ్య, హనుమంతరెడ్డి, రమణ, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 2024 ఎన్నికల్లో ఓటమి, గెలుపును డిసైడ్ చేసేది జనసేన పార్టీనే

-జనసేన పార్టీ తాడిపత్రి ఇన్‌చార్జ్ కదిరి శ్రీకాంత్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, జూలై 12 ప్రభాతవార్త

2024 ఎన్నికల్లో ఓటమి, గెలుపును డిసైడ్ చేసేది జనసేన పార్టీనేనని ఆ పార్టీ తాడిపత్రి ఇన్‌చార్జ్ కదిరి శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్ల ముసుగులో కొంత మంది వైసిపి కార్యకర్తలు జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ చిత్రపటాలను చెప్పులతో కొట్టడాన్ని హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వాలంటీర్ల గురించి తప్పు అనలేదని అపార్థం చేసుకుని మీ ఇష్టానుసారం మా అధ్యక్షున్ని అంటే చర్యలు తప్పవన్నారు. జనసేనను తక్కువ అంచనా వేస్తున్నారని ఇప్పడే మూడు మండలాల్లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. 2024 ఎన్నికల్లో జనసేన ప్రభంజనం సృష్టిస్తుందని ఓటములు గెలుపులు నిర్ణయించేది జనసేన అని వైసిపి నాయకులు తెలుసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## చింబిలి రమణను పరామర్శించిన జెసి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, జూలై 12 ప్రభాతవార్త



గాయపడిన వారిని పరామర్శిస్తున్న అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రి పట్టణంలో మంగళవారం రాత్రి జరిగిన గొడవల్లో గాయపడిన టిడిపి నాయకులు చింబిలి వెంకటరమణ, రాంబాబు, అమీర్‌బాషలను తెలుగుదేశం పార్టీ నియోజవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి పరామర్శించారు. గాయపడిన విషయం తెలుసుకున్న జె.సి అశ్మిత్‌రెడ్డి బుధవారం స్థానిక ప్రభుత్వాసుపత్రికి చేరుకుని వారిని పరామర్శించి మీఅందరికి మేము అండగా వుంటామని వారికి భరోసా కల్పించారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

యాడికి, జూలై 12 ప్రభాతవార్త



వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని రాయల చెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. నగరూరు గ్రామానికి చెందిన అభినయ్ జన్మదినాన్ని పురస ్కరించుకుని అతని తల్లిదండ్రులు వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అభినయ్ కుటుంబసభ్యులు శశిధర్, దీప్తిచౌదరి, నరేష్, సుబ్బయ్య, ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి, వృద్ధులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ వెంగమనాయుడు వర్ధంతి



వెంగమనాయుడు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పుట్లూరు, జూలై 12 ప్రభాతవార్త

మండలంలోని చింతకుంట గ్రామంలో బుధవారం కామ్రేడ్ వెంగమనాయుడు 26వ వర్ధంతి వేడుకలను సిపిఐ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ పెద్దపప్పూరు మండలం చీమలవాగుపల్లి గ్రామంలో జన్మించిన కామ్రేడ్ వెంగమనాయుడు జిల్లాలో సీనియర్ కమ్యూనిస్టు నాయకునిగా 20 సంవత్సరాలు జిల్లా పార్టీ కార్యదర్శిగా పనిచేశారన్నారు. భూపోరాటాలు చేసి భూమిలేని నిరుపేదలకు భూములు పంపిణీ చేయడం జరిగిందన్నారు. యాడికి కాలువ నీటి కోసం రైతులు, ప్రజలను సమీకరించి పోరాటం చేశారన్నారు. ఆయన త్యాగాలను మరువలేమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దిరాజు, రమేష్, పెద్దన్న, పెద్దకొండయ్య, వీర, రామాంజినేయులు, కృష్ణయ్య, నాగరాజు, పెద్దక్క, చిన్నమ్మ, రాధా, అంజలి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర్లకు చట్టసభల్లో అవకాశం కల్పించాలి



రాజకీయ రంగాలలో అవకాశం కల్పించాలంటూ సమావేశం నిర్వహిస్తున్న వడ్డెర్లు

నల్లచెరువు, జూలై 12, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గ్రామాలలో వడ్డెర్ల సంఘం సభ్యులు బుధవారం స్థానిక దామోదర గ్రౌండ్ ఆవరణంలో సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా వడ్డెర్లను ప్రభుత్వం గుర్తించాలని, సుమారు 45వేల ఓటర్లు ఉన్నారనీ, సామాజిక రాజీకయ రంగాలలో వెనుకబాటులో ఉన్నామని, వడ్డెర్లు అందరూ ఐక్యతగా కలిసిఉన్నా కూడా అధికంగా ఉన్న ఈ ప్రాంతం నుండి చట్టసభలకు వెళ్ళలేదన్నారు. కదిరి ప్రాంతం నుండి వడ్డెర సామాజిక వర్గానికి చెందిన బత్తల కుటుంబ సభ్యులు బత్తల హరిప్రసాద్ ఎన్నో సంవత్సరాల నుండి సమాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అన్ని వర్గాలకు చేయూతనిస్తూ ఒక ప్రధాన పార్టీలో గుర్తింపు పొంది ప్రజల మన్ననలు తెచ్చుకున్న కదిరి నియోజకవర్గంలో వైకాపా పార్టీలో పార్టీల కోసం ఎంతో కృషి చేసిన డాక్టర్ బత్తల హరిప్రసాద్‌ను ఈ సారి చట్టసభల్లో అవకాశం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఘాజేఖాన్‌పలి ్ల నరసింహులు, తేపల్లి దొడ్డెప ్ప, అల్లుగుండు నారాయణస్వామి, ఇడగొట్టు రమణ,జెరిపిటి మధు, జెరిపిటి త్రిలోక్‌నాథ్, బోనేపల్లి ఎల్లప్ప, జెరిపిటి రాజు, జెరిపిటి మనోహర్, జెరిపిటి ఆదినారాయణలు పాల్గొన్నారు.

## సిపిఐ నూతన నియోజకవర్గ కార్యదర్శిగా ఎస్‌కె ఇషాక్

కదిరి, జులై 12 ప్రభాతవార్త

సిపిఐ నూతన కదిరి నియోజకవర్గ కార్యదర్శిగా ఎస్.కె.ఇషాక్‌ను నియమించినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయాదవ్, తెలిపారు. బుధవారం సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యవర్గ సభ్యులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి కదిరి నూతన కార్యదర్శిని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. తన ఎంపికకు సహకరించిన వేమాయాదవ్‌కు, సిపిఐ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

## చేనేత కార్మికులపై దాడిని ఖండిస్తూ నిరసన ర్యాలీ



నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న మండలంలోని చేనేత కార్మికులు

నల్లచెరువు, జూలై 12, ప్రభాతవార్త:

విజయవాడలో కొద్దిరోజుల క్రితం ధర్మవరం చేనేత వ్యాపారవేత్తకు జరిగిన దాడిని ఖండిస్తూ బుధవారం మండల కేంద్రంలోని జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం కమిటీ సభ్యులు జిల్లా ఉపాధ్యక్షులు జక్కా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో చేనేత కార్మికులు అందరూ కలిసి నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది. వీరందరూ నల్లచెరువు వీవర్స్ కాలనీ నుండి చేనేత కార్మికులు ర్యాలీగా వెళ్ళి చేనేత వ్యాపారవేత్తపై దాడిని చేసినవారిని కఠినంగా శిక్షించాలంటూ తహసిల్దార్‌కు వినతీపత్రం అందజేశారు. దాడికి పాల్పడినవారిపై చర్యలు తీసుకోకుంటే భవిష్యత్తులో తీవ్రమైన నిరసనలు, ఆందోళనలు చేపడతామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మండలంలోని చేనేత కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నేడు దేవస్థానంలో పూజా సామాగ్రికి బహిరంగ వేలం ప్రకటన



శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి వారి మూలవిరాట్

నల్లచెరువు, జూలై 12, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం నందు దేవాదాయ ధర్మాధాయ శాఖ అధికారుల సమక్షంలో నేడు బహిరంగ వేలం ప్రకటన వేయడం జరుగుతుందని ఆలయ ఈఓ రామాంజినేయులు, ఆలయ చైర్మెన్ దేవరింటి భాస్కర్‌రెడ్డిలు ఓ ప్రకటనలో తెలిపారు. 17.08.2023 నుండి 14.09.2023 శ్రావణమాసం వరకు టెంకాయలు, పూజాసామాగ్రి , పార్కింగ్, విక్రయించుకొనుటకుగాను హక్కులు పొందుటకు గాను హక్కులు 13.07.2023 గురువారం ఉదయం 11 గంటలకు దేవస్థానం నందు ఆలయ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం వేయబడునని వారు తెలిపారు. వేలంలో పాల్గొనదలిచిన వారు ముందుగా రూ. 20వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. వేలం హక్కు కాలపరిమితి ఒక నెల మాత్రమేనని వేలం పాడేందుకు హిందువులు మాత్రమే పాల్గొనాలని, వేలం పాటలో పాడగిన వారు వెంటనే మొత్తం 1/2వంతు మొత్తం డిపాజిట్ చెల్లించి రసీదు పొందాలన్నారు.

## మండల డీలర్ల సంఘం నూతన కమిటీ ఎంపిక





నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

కదిరి, జులై 12 ప్రభాతవార్త

మండల నూతన డీలర్ల సంఘం కమిటీని బుధవారం పట్టణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా రమణారెడ్డి, అధ్యక్షులు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు బాబ్‌జాన్, కోశాధికారి ప్రతాప్, ప్రధాన కార్యదర్శి లక్ష్మిరెడ్డి, జీలాన్, శాంతన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, హనుమంతరెడ్డి, పలువురు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహా సభను జయప్రదం చేయాలి



కరపత్రికలను విడుదల చేస్తున్న రజక సంఘం నాయకులు

కదిరి, జులై 12 ప్రభాతవార్త

ఆగస్టు 13వ తేదిన పుట్టపర్తిలో జరిగే రజకసంఘం ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న ప్రథమ మహా సభను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు తెలిపారు. బుధవారం పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో మహా సభకు సంబంధించిన కరపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రజకులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఆగస్టు నెల 13వ తేదిన పుట్టపర్తిలో నిర్వహించే మహా సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజినేయులు, శంకర్, నారాణప్ప, తదితరులు పాల్గొన్నారు.

## హంపీ జీ-20 సదస్సు.... సాంస్కృతిక ప్రతినిధులచే యోగాభ్యాసం



హంపీ జీ-20 సమావేశాలకు హాజరైన సాంస్కృతిక ప్రతినిధులు యోగాభ్యాసం చేస్తున్నప్పటి దృశ్యం

బళ్లారి, జూలై12, ప్రభాతవార్త

హంపీలో ఏర్పాటు చేసిన జీ-20 సాంస్కృతిక కార్యవర్గం కూటమి 3వ సభ చివరి రోజైన బుధవారంనాడు శ్రీ పట్టాభిరామ దేవస్థాన ప్రాంగణంలో వందలాది మంది విదేశీ ప్రముఖులు కలిసిగట్టుగా యోగాభ్యాసం చేశారు. ఉదయం 6 గంటల నుంచి 7;30 గంటల వరకు ఆయుష్‌శాఖ ఆధ్వర్యంలో నిష్ణాతులైన యోగా పండితుల మార్గదర్శకంలో ఓంకారం, గాయత్రీ మంత్రం పఠనంతో ప్రారంభమైన యోగాలో సరళవామతో తాడు ఆసనం, వృక్షాసనం, పాద హస్తాసనం, అర్ధ చక్రాసనం, త్రికోణాసనం, భద్రాసనం, అర్ధ ఉష్ట్రాసనం, వజ్రాసనం, పద్మాసనం, త్రిబంధ ప్రాణాయామం చేశారు. అనంతరం సుఖాసనంలో సుమారు పది నిమిషాల పాటు శ్వాసతో కూడిన ధ్యానం చేశారు. హంపీలోని చారిత్రక పట్టాభిరామ దేవస్థానం ఆవరణ ప్రాంగణంలో ప్రశాంతమైన వాతావరణంలో విదేశీ ప్రముఖులు యోగాభ్యాసం ద్వారా తన్మయత్వం పొందారు. అనంతరం ఓంకారం, శాంతిమంత్రం జపించి యోగాభ్యాసం ముగించారు. ఇదే సందర్భంలో యోగా చేయడం ద్వారా గొప్ప అనుభూతి పొందినట్లు వారు పేర్కొన్నారు.

## బళ్లారిలో నేడు వీఎస్‌కే యూనివర్సిటీ 11వ స్నాతకోత్సవం

- రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్‌గెహ్లాట్‌చే ప్రారంభం
- ఛాన్సలర్ సిద్ధుపిఅలగూరు



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న వీఎస్‌కే యూనివర్సిటీ ఛాన్సలర్ సిద్ధుపి అలగూరు



డాక్టరేట్‌లకు ఎంపికైన ప్రముఖులు కవితామిశ్రా, హీరేహాళ్ ఇబ్రహీం, ఎం.వెంకటేష్‌కుమార్‌లు

బళ్లారి, జూలై12, ప్రభాతవార్త

బళ్లారిలోని విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం (వీఎస్‌కే యూనివర్సిటీ) 11వ స్నాతకోత్సవ కార్యక్రమం గురువారం ఉదయం 10 గంటలకు జరగనున్నట్లు రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్‌గెహ్లాట్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు యూనివర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ సిద్ధుపి అలగూరు తెలిపారు. యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన వీఎస్‌కే యూనివర్సిటీ 2021-22 సంవత్స ప్రవార్షిక స్నాతకోత్సవం ఈనెల 13వ తేదీన జరగన్నున్నట్లు, సంప్రదాయం ప్రకారం యూనివర్సిటీ ఛాన్సలర్ రాష్ట్ర గవర్నర్‌తో పాటు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి, సిండికేట్ సభ్యులు, పరిషత్ సభ్యుల నేతృత్వంలో యూనివర్సిటీ ఓపెన్ ఆడిటోరియం ఆవరణలో కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఐసీఎస్ఎస్ఆర్ న్యూఢిల్లీ అధ్యక్షుడు డా.జి.కె.బజాజ్ స్నాతకోత్సవం ప్రసంగాన్ని చదివి వినిపిస్తారని, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి వీఎస్‌కే యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.ఎం.సి.సుధాకర్ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపిన ఆయన, ఈసారి స్నాతకోత్సవంలో పీజీ, పీహెచ్‌డీ కోర్సుల్లోని వివిధ విభాగాల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన 42 మంది విద్యార్థులు 53 బంగారు పతకాలు సాధించినట్లు చెప్పారు. వివిధ విభాగాలతో కలిపి మొత్తం 32 పీహెచ్‌డీ విద్యార్థులు డాక్టరేట్ పట్టా పొందనున్నట్లు తెలిపిన ఆయన, అన్నీ విభాగాల పీజీ కోర్సుకు సంబంధించి 51 మంది విద్యార్థులు స్నాతకోత్తర కోర్సుల నుంచి 72తో కలిపి మొత్త 123 మంది విద్యార్థులు ర్యాంకుల సర్టిఫికెట్లు ఈ సందర్భంలో అందజేయనున్నట్లు తెలిపారు. ఇదే సందర్భంలో సమాజంలో వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులైన సాధకులకు గౌరవ డాక్టరేట్ పట్టాలను అందజేస్తున్నట్లు తెలిపారు. దార్వాడకు చెందిన కవితమిశ్ర అనే మహిళకు వ్యవసాయ, వ్యవసాయ ఆధారిత రంగంలో మహత్తర సాధన కనబరిచిన నేపథ్యంలో ఆమెకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేయనున్నట్లు, బహు వ్యవసాయ పద్ధతిని అలవర్చుకొని ఆర్థికంగా రైతులు అభివృద్ధి చెందే వ్యవసాయ సాగు పద్ధతుల గురించి రైతులకు జాగృతి కల్పించారని, వ్యవసాయంతో పాటు పాడిపరిశ్రమ, వ్యవసాయ నర్సరీని ఆమె నడుపుతూ రైతులకు మార్గదర్శకంగా నిలిచారని చెప్పారు. సుస్థిర వ్యవసాయ పద్ధతిపై గ్రామాల్లో విస్తృతంగా జాగృతి కల్పించిన ఆమెకు అత్యుత్తమ రైతు ప్రశస్తి, బంగారు పతకంకు, వ్యవసాయ ప్రశస్తి, రాణిచెన్నమ్మ అవార్డు, కర్ణాటక రాజ్యోత్సవ ప్రశస్తి లభించిందని చెప్పారు. అలాగే దివంగత హీరేహాళ్ ఇబ్రహీం సాహిత్య, ధార్మిక రంగాల్లో అందించిన సేవలకు గానూ గౌరవ డాక్టరేట్‌ను ఇదే సందర్భంలో ప్రదానం చేస్తున్నట్లు ఛాన్సలర్ తెలిపారు. విద్యార్థి దశ నుంచే స్వాతంత్ర్య పోరాట సమరయోధుడిగా, సాహితీప్రియుడిగా, సాహిత్య, సంస్కృతి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారని, శివమొగ్గలో జరిగిన అకిలభారత సమ్మేళనం సాంస్కృతిక సమితికి నేతృత్వం వహించారని, కర్ణాటక సంఘం ఉపాధ్యక్షుడిగా, కన్నడ అభివృద్ధి ప్రాధికారం సభ్యుడిగా సేవలందించారని, శివమొగ్గలో అయిన జీవనసంజే అనే వృద్ధాశ్రమాన్ని నడుపుతున్నారని, అనాథలైన వృద్ధులకు ఆశ్రయం కల్పించారని, ఖురాన్ ప్రవచనాలను కన్నడలోకి అనువదించిన ఇబ్రహీం మత సామరస్యాన్ని పరిరక్షించడంలో ప్రముఖ పాత్ర పోషించాడని చెప్పారు. ఇక మూడవ గౌరవ డాక్టరేట్ పొందిన ఎం.వెంకటేష్‌కుమార్ హిందూస్థానీ సంగీతంలో పేరుమోసిన పండితుడని బళ్లారి జిల్లా లక్ష్మీపురలో 1953లో జన్మించారని, పండిత్‌పుట్టరాజ్ గవాయి మార్గదర్శకంలో సంగీత శిక్షణ పొంది, కర్ణాటక కాలేజీలో సంగీతవిభాగంలో అధ్యాపకుడిగా సేవలు అందించారని, దాసర పదాలు, వచనాల గానం ద్వారా ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నారని, ఆయనకు కర్ణాటక రాజ్యోత్సవ ప్రశస్తితో పాటు సంగీత, నాటక అకాడమీ ప్రశస్తి, కర్ణాటక యూనివర్సిటీ దార్వాడ నుంచి గౌరవ డాక్టరేట్ పదవితో పాటు వచన సాహిత్యశ్రీ ప్రశస్తి, 2016లో పద్మశ్రీ అవార్డును పొందారని ప్రొఫెసర్ సిద్ధుపి అలగూరు తెలిపారు. గురువారం జరిగే స్నాతకోత్సవం విజయవంతంగా జరిగేలా యూనివర్సిటీలో ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంలో ప్రొఫెసర్ ఎస్‌సి పాటిల్, ప్రొఫెసర్ రమేష్‌హోలేకర్ తదితరులు పాల్గొన్నారు.

## అవినాష్ గుప్తా చేతిలో దాడికి గురైయిన చేనేత వస్త్రా వస్త్ర వ్యాపారులను పరామర్శించిన బడిగించల దంపతులు



బడిగించల విజయలక్ష్మి దంపతులను సన్మానిస్తున్న తోగట కార్పోరేషన్ డైరెక్టర్ పూజారి ప్రభావతి రామ్మోహన్.

అనంతపురం రూరల్,జూలై12ప్రభాతవార్త:

విజయవాడ ఆలయ సిలన్క్ష షాపింగ్ మాల్ యాజమాని అవినాషన గుప్తా,చేవెళ్ల నాగేశ్వరరావు చేతిలో దాడికి గురైన ధర్మవరంనకు చెందిన చిరు వస్త్ర వ్యాపారులు శశి,ఆనంద్ కుటుంబాలను ఏపి రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ బడిగించల విజయలక్ష్మి,ఆమె భర్త బడిగించల చంద్రమౌళి,తోగట కార్పోరేషన్ డైరెక్టర్ పూజారి ప్రభావతి రామ్మోహన్‌లు దాడికి గురైన వారిని పరామర్శించి వారికి ధైర్యం చెప్పి ఆ ధైర్యపడకండి మీకు మేము ఉండామని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ సిల్క్ షాపింగ్ మాల్కుఉ చీరలు అప్పుగా ఇచ్చి ఆ అప్పుకు సంబందించిన బాకీ ఇవ్వమని దర్మవరానికి చెందిన వస్త్ర వ్యాపారులు వశి,ఆనంద్,గిరిరాజ్‌లు అడగడంతో వారిపైన అవినాష్ గుప్త,నాగేశ్వరరావులు దాడిలు చేసిన సంఘటనలు సోషియల్ మీడియాలో రావడం జరడంతో వాటీపైన ప్రభుత్వంపైన వివిధ పార్టీలు అబండాలు వేయడం జరిగిందని వీటిని హస్తకళకారులు,చేనేత కలాకారులు తీవ్రంగా ఖండించడం జరిగిందన్నారు. ధర్మవరంకు చెందిన వస్త్ర వ్యాపారులపై దాడి జరిగిన విషయంను తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి స్పందించి వెంటనే సిఎం,సిపిల దృష్టికి ఈ వినయంను తీసుకపోవడంతో పోలీసులు వెంటనే దాడి చేసిన వారిని అరెస్ట్ చేసి కోర్టులో హజరు పరసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గిరిరాజ్,నాగేస్,రామకిష్ణ,చంద్రప్ప,మహర్షి, ఎనివాసులు,సురేష్,కాటమయ్య,రామదాసు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోమటికుంట్ల, బాలాపురంలో జగనన్న సురక్ష

పుట్లూరు, జూలై 12 ప్రభాతవార్త

మండలంలోని కోమటికుంట్ల, బాలాపురం సచివాలయాల వద్ద గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ యోగానందరెడ్డి తెలిపారు. సర్వేలో 11 సర్టిఫికెట్లలో ఏవైనా కావాలన్న వారికి ఆ సర్టిఫికెట్లను ఉచితంగా అందచేయడం జరుగుతుందన్నారు. అలాగే ఏమైనా గ్రామాల్లో ఇతర సమస్యలు కూడా అధికారుల దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా సచివాలయాల పరిధిలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

13-07Pg10exHMNWJQEBPR:Layout 1 13/07/23 10:36 PM Page 1






# ₹ 2,900 కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శంకుస్థాపన

**గురువారం, 13 జూలై 2023 | 11:30 గం.ల.కు | తారక రామ స్టేడియం, తిరుపతి**

## నాయుడుపేట - తూర్పు కనుపూర్ సెక్షన్

(పొడవు: 35 కి.మీ., **NH-71** | వ్యయం: ₹ 1399 కోట్లు)

## చిల్లకూరు క్రాస్ - కృష్ణపట్నం పోర్ట్ సౌత్ గేట్ సెక్షన్ వయా తూర్పు కనుపూర్

(పొడవు: 36 కి.మీ., **NH-516 W** | వ్యయం: ₹ 909 కోట్లు)

## తమ్మినపట్నం - నారికెళ్లపల్లె సెక్షన్ మరియు ఇపూరు నుండి కృష్ణపట్నం పోర్ట్ వరకు డెడికేటెడ్ పోర్ట్ రోడ్డు పొడిగింపు

(పొడవు: 16 కి.మీ., **NH-516W & NH-67** | వ్యయం: ₹ 610 కోట్లు)

- కృష్ణపట్నం పోర్టుకు అంతరాయంలేని మరియు సురక్షితమైన అనుసంధానం
- నేషనల్ మాస్టర్ ప్లాన్ నోడ్లకు, ఇండస్ట్రియల్ నోడ్లకు మరియు నెల్లూరు SEZ కు వేగవంతమైన అనుసంధానం
- తిరుపతిలో గల శ్రీ బాలాజీ క్షేత్రము మరియు శ్రీ కాళహస్తిలో గల శివ క్షేత్రము వంటి ధార్మిక ప్రదేశములను సందర్శించే భక్తులకు మరింత సౌకర్యం
- నేలపట్టు పక్షి అభయారణ్యం మరియు శ్రీ హరికోటలోని షార్ వంటి పర్యాటక ప్రదేశములను అనుసంధానించడం ద్వారా పర్యాటక అభివృద్ధి
- పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాల కల్పన.

CBC 37107/15/0020/2324

## నితిన్ గడ్కరి

కేంద్ర మంత్రివర్యులు, రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారులు

వారి అమృత హస్తాల మీదుగా

**వీరి ఘనమైన సమక్షంలో**

**జనరల్ (డా.) వి.కె. సింగ్ (రిటైర్డ్)**
కేంద్ర సహాయ మంత్రివర్యులు
రోడ్డు రవాణా, జాతీయ రహదారులు మరియు పౌర విమానయానం

**దాడిశెట్టి రామలింగేశ్వర రావు**
రహదారులు మరియు భవనాల శాఖ మంత్రివర్యులు,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

**పార్లమెంటు సభ్యులు**

బీద మస్తాన్ రావు | వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి | మద్దిల గురుమూర్తి

www.morth.nic.in | www.facebook.com/MoRTHIndia | www.twitter.com/MoRTHIndia

FASTag
- Saving invaluable time of approx 40 crore hours per year • Saving fuel of approx 35 crore liters per year
- Ecological conservation by producing less carbondioxide of approx 10 lacs ton per year

Use FASTag... and contribute to the nation...

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.